

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 08-11-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 194 రూ॥ 6.00



ప్రభంజనం సృష్టించబోతున్న బండి సంజయ్



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888







యాత్ర

త్వరలోనే బండి సంజయ్ పాదయాత్రలు..

నేటిధాత్రి Exclusive

హైదరాబాద్, నేటిధాత్రి:

గతంలో తాను స్వయంగా రాష్ట్రవ్యాప్తంగా నడిచిన 'ప్రజా సంగ్రామ యాత్ర' తరహాలో సరికొత్త సుదీర్ఘ పాదయాత్రలను బండి సంజయ్ కుమార్ మళ్లీ త్వరలోనే ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీఆరఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయన 5 విడతలు గా ప్రజా సంగ్రామ యాత్ర చేశారు. ప్రస్తుతం ఆయన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ, తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి మరియు అధికార కాంగ్రెస్ పార్టీ విధానాలను నిరోసిస్తూ 2026 నవంబర్ మొదటి వారంలో ఆయన 'మహాపాదయాత్ర' పేరిట సరికొత్త పోరాటాలను మళ్లీ మొదలుపెట్టారు. తెలంగాణలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు వీలుగా 2026 నవంబర్ మొదటి వారంలో (నవంబర్ 5న కరీంనగర్‌లో) బీజేపీ ఆధ్వర్యంలో బండి సంజయ్ 'మహా పాదయాత్ర' పేరిట సరికొత్త ప్రజా ఉద్యమ యాత్రలతో మళ్లీ ప్రజల్లోకి వచ్చా రు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతఅత్వంలో 2026 నవంబర్ 5న కరీంనగర్‌లో "మహా పాదయాత్ర" (మహా ర్యాలీ) నిర్వహించారు. 'లోక్‌తంత్ర బచావో -అరాచకత హటావో' (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి - అరాచకాన్ని తొలగించండి) అనే పిలుపుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కరీంనగర్ నగరంలోని కార్ఖానగడ్డ గాంధీ చౌరస్తా నుండి ప్రారంభమై, టవర్ సర్కిల్, శాస్త్రి రోడ్ మీదుగా కమాన్ వరకు సుమారు 1.5 కిలోమీటర్ల మేర ఈ మహా పాదయాత్ర కొనసాగింది.కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సర్ ప్రక్రియకు మద్దతుగా, దీనిపై కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియా కూటమి చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టడమే లక్ష్యం గా బీజేపీ ఈ యాత్రను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బండి సంజయ్‌తో పాటు బీజేపీ జాతీయ నాయకులు, స్థానిక మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, మహిళా మోర్చా ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో యువత, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కీలక జిల్లాల్లో పరిస్థితులకు అనుగుణంగా...

గతంలో లాగే సుదీర్ఘ కాలం పాటు ఒకే విడతగా కాకుండా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగాతెలంగాణలోని వివిధ కీలక జిల్లాలలో విడతల వారీగా 'మహా పాదయాత్ర' లేదా 'మహా ర్యాలీలను' వేగంగా నిర్వహించేందుకు వ్యూహం రచించారు.ఈ వ్యూహంలో భాగంగానే 2026 నవంబర్ 2న హైదరాబాద్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో కలిసి, నవంబర్ 3న నిర్మల్‌లో, మరియు నవంబర్ 5న కరీంనగర్‌లో బండి సంజయ్ వరుసగా మహా పాదయాత్రలను సక్సెస్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎసఐఆర్ ప్రక్రియకు మద్దతుగా, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం 'లోక్‌తంత్ర బచావో - అరాచకత హటావో' అనే నినాదంతో ఈ సరికొత్త పాదయాత్రలను డిజైన్ చేశారు.కాబట్టి, గత ప్రజా సంగ్రామ యాత్ర స్ఫూర్తితోనే బండి సంజయ్ తెలంగాణవ్యాప్తంగా తన తదుపరి పాదయాత్రల సిరీస్‌ను ఇప్పటికే రీ-స్టార్ట్ చేశారు. రాబోయే రోజుల్లో మిగిలిన జిల్లాల్లో కూడా ఈ యాత్రలు మరింత విస్తృతం కానున్నాయి.

ఐదు భారీ మహాపాదయాత్రలు

గతంలాగా ఒకే సుదీర్ఘ నిరంతర పాదయాత్రగా కాకుండా, ఈసారి వ్యూహాత్మకంగా తెలంగాణ లోని విభిన్న ప్రాంతాలను కవర్ చేస్తూ మొత్తం 5 భారీ మహా పాదయాత్రలు/ర్యాలీలను నిర్వ హించాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించింది. ఇప్పటికే హైదరాబాద్, నిర్మల్, కరీంనగర్ పరిధి లో ప్రారంభమైన ఈ సిరీస్, రాబోయే నెలల్లో మిగిలిన కీలక జిల్లాల్లోనూ కొనసాగనుంది.రాబోయే రోజుల్లో జరిగే ఈ యాత్రలలో కేవలం రాష్ట్ర స్థాయి నేతలే కాకుండా, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, నితిన్ నబిన్ వంటి కీలక నేతలతో పాటు కేంద్ర మంత్రులు కూడావివిధ జిల్లాల క్లస్టర్లలో నేరుగా పాల్గనేలా ప్రణాళిక సిద్ధం చేశారు.రాబోయే నెలల్లో ఈ యాత్రల ప్రధాన అజెండా కాంగ్రెస్, ఇండియా కూటమిల అసత్య ప్రచారాలను తిప్పికొట్టడమే. మహి ళా రిజర్వేషన్ బిల్లు అమలు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ యాత్రలను ఒక వేదికగా వాడుకోనున్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రి య పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, గ్రామ మరియు బూత్ స్థాయిలో పార్టీ కేడర్‌ను ఎన్నికలకు సమాయత్తం చేయడం కోసం బండి సంజయ్ ఈ యాత్రల ద్వారా విస్తఅతంగా పర్యటించనున్నారు. బండి సంజయ్ ప్రస్తుతం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నందున, పార్లమెంట్ షెడ్యూల్స్ మరియు అధికారిక బాధ్యతలకు ఇబ్బంది కలగకుండా.. వీకెండ్ లు, ప్రత్యేక విడతల వారీగా ఈ 'మహా పాదయాత్ర' ప్రణాళికలను రాబోయే నెలల్లో మరింత ఉధఅతం చేయనున్నారు.

- కరీంనగర్‌లో మహాపాదయాత్ర సక్సెస్
- జిల్లాల్లో పరిస్థితులకనుగుణంగా పాదయాత్రల ప్లాన్
- ఐదు భారీ మహాపాదయాత్రలకు అధిష్టానం వ్యూహం
- మాస్ లీడర్‌గా బండి సంజయ్‌కి పేరు
- గత మహాసంగ్రామ యాత్రలకు మంచి స్పందన
- కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూపగల నేత
- బండి సంజయ్‌తో బీఆర్ఎస్‌కు నష్టం
- రేవంత్‌ను ఢీ అంటే ఢీ అనగలిగే నేత
- కాంగ్రెస్ వైఫల్యాలను నేరుగా ప్రశ్నంచగల నాయకుడు

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బండి సంజయ్ గొప్ప మాస్ లీడర్

తెలంగాణ రాజకీయాల్లో బండి సంజయ్ కుమార్ ఒక బలమైన ముద్ర వేసిన మాస్ లీడర్. గతంలో ఆయన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో పార్టీ సాధించిన విజయాలు, కేడర్‌లో నింపిన జోష్‌ను విశ్లేషిస్తే, భవిష్యత్తులో ఆయనకు మరోసారి రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగిస్తే ఎలాంటి సానుకూల పరిణామాలు ఉంటాయనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ న డుస్తోంది. బండి సంజయ్ శైలి పూర్తిగా దూకుడుతో కూడుకున్నది. 2020లో ఆయన తొలిసారితెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టినప్పుడు పార్టీలో ఒక కొత్త రకమైన చైతన్యం వచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పక్షంపై రాజీలేని పోరాటం చేయడం ఆయన ప్రత్యేకత.క్షే త్రస్థాయిలో ఏ చిన్న సంఘటన జరిగినా

బండి సంజయ్ బీజేపీకి మంచి ఎసెట్



న్వయంగా రంగంలోకి దిగి కార్యకర్తలకు భరోసా ఇవ్వడం ద్వారా కేడర్‌లో తిరుగులేని నమ్మకాన్ని సంపాదించుకున్నారు. ఆయనకు మళ్లీ రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇస్తే, నిస్తేజంగా ఉన్న కార్యకర్తల్లో సైతం కొత్త ఉత్సాహం వచ్చి, పార్టీ శ్రేణులు ఎన్నికల నమరానికి వేగంగా సిద్ధమవుతాయనే అంచనాలు ఉన్నాయి.గతంలో బండి సంజయ్ అధ్యక్షుడి గా ఉన్న కాలంలో బీజేపీ తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగింది. అంతకుముందు నామమాత్రంగా ఉన్న పార్టీని అధికార రేసులోకి తీసుకురావడంలో ఆయన వ్యూహాలు

08 లో



నేటిధాత్రి

22ND ANNIVERSARY


నిజాన్ని నిర్భయంగా నిష్పక్షపాతంగా

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 08-11-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 194 రూ॥ 6.00





కొడంగల్‌లో మెగా రైతుమేళా.. పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభం

- హకీంపేటలో రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం
- ఆధునిక సాగు పద్ధతులు, నూతన సాంకేతికతపై రైతులకు అవగాహన



హకీంపేట, నేటిధాత్రి:
వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో నిర్వహిస్తున్న మెగా రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. కొడంగల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా హకీంపేటలోని యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ హబ్ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి రైతుమేళా, పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను సందర్శించారు.
రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యామ్నాయ పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించడమే ఈ రైతుమేళా ప్రధాన ఉద్దేశం. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, యాంత్రీకరణ, ఆధునిక పరికరాలు, పంటల వైవిధ్యీకరణ, అనుబంధ రంగాల్లో అందుబాటులో ఉన్న అవకాశాలను రైతులకు



వివరించేలా ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.

08 లో

రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు, ఆనంద వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలంతా వండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

ప్రజల కష్టాలు తొలగి, సర్వ సంపదలు చేకూరాలి.. రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ దీపావళి శుభాకాంక్షలు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అజ్ఞానపు చీకట్లను తొలగించుకుని జ్ఞాన కాంతులను ఆహ్వానించాలనే సందేశాన్ని దీపావళి పండుగ మనకందిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగి, సర్వ సంపదలు చేకూరేలా, రాష్ట్రం తిరిగి ప్రగతి పథంలో పయనించేలా లక్ష్మీదేవి అమ్మవారు ప్రజలపై కరుణాకటాక్షాలు అందించాలని ప్రార్థించారు. బాణాసంచా కాల్చే సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ కుటుంబ సభ్యులందరూ వండుగ సంబురాలు నిర్వహించుకోవాలని సూచించారు.

అదృష్టం కలిసొచ్చి సీఎం అయ్యారు.. మునుగోడుకు నిధులేవి?

కొడంగల్‌కు వేల కోట్లు.. మునుగోడుకు ఎందుకు ఇవ్వరు?



నల్లగొండ, నేటిధాత్రి:
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అదృష్టం కలిసొచ్చి సీఎం అయ్యారని, కొడంగల్‌కు వేల కోట్లు కేటాయిస్తున్నప్పుడు మునుగోడుకు ఎందుకు నిధులు ఇవ్వడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం మునుగోడులో ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న మునుగోడు అభివృద్ధిపై తనకు ప్రత్యేక తపన ఉందన్నారు. అన్ని నియోజకవర్గాలను ప్రభుత్వం సమానంగా చూడాలని, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించాలని సీఎం, డిప్యూటీ సీఎంను కోరినట్లు తెలిపారు. అవినీతిని అరికడితేనే పేదలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

ఫిన్‌టెక్ పెట్టుబడులకు హైదరాబాద్ కేంద్రం

గ్లోబల్ ఫైనాన్షియల్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: శ్రీధర్‌బాబు



హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఫిన్‌టెక్, ఆర్థిక సేవల కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైటెక్ సిటీలో ఆర్థాఫిన్‌టెక్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన.. డిజిటల్ బ్యాంకింగ్, ఆర్థిక సాంకేతిక రంగాల్లో ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నామన్నారు. తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంలో భాగంగా అధునాతన సాంకేతికత, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ హైదరాబాద్‌ను గ్లోబల్ ఫైనాన్షియల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.

నల్గొండకు నీళ్లివ్వడం చేతకాక.. రెండు జిల్లాల మధ్య చిచ్చు!

గోదావరి-కృష్ణా అనుసంధానమే నల్గొండకు శాశ్వత పరిష్కారం!



- ఏడుల నుంచి డిండికి నీళ్లు తేవడం అసాధ్యం.. రెండు జిల్లాల మధ్య చిచ్చుపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బస్వాపూర్ మీదుగా గోదావరి జలాలను మళ్లిస్తేనే డిండి ఎత్తిపోతలకు నీళ్లు
- 80 శాతం పూర్తయిన ప్రాజెక్టులను వదిలేసి కొత్త ప్రతిపాదనలతో కాలయాపన
- ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.. జిల్లాలో రిజర్వాయర్లు నిర్మించాలి
- రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి
- ముఖ్యమంత్రి రేసుగుర్రం అనుకుంటే.. కీలుగుర్రంగా మారిపోయారు
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

నల్గొండ, నేటిధాత్రి:
గోదావరి, కృష్ణా నదుల అనుసంధానంతోనే నల్గొండ జిల్లా నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఏడుల నుంచి డిండి రిజర్వాయర్‌కు నీటిని తరలిస్తామనడం ఆచరణ సాధ్యం కాదని, దీనివల్ల పాలమూరు, నల్గొండ జిల్లాల ప్రజల మధ్య వివాదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. డిండి రిజర్వాయర్ వద్ద నీటి లభ్యత, ప్రాజెక్టుల అనుసంధానంపై ప్రజెంటేషన్ ఇచ్చిన ఆమె.. బస్వాపూర్ రిజర్వాయర్‌ను పూర్తి చేసి గోదావరి జలాలను డిండి ఎత్తిపోతలకు మళ్లించడమే సరైన పరిష్కారమని వివరించారు.
ఏడుల నుంచే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు రెండు టీఎంసీల నీటిని తరలించే పరిస్థితి లేదని, అలాంటప్పుడు డిండికి నీళ్లు ఎలా తీసుకొస్తారని ప్రశ్నించారు. ఎల్లూరు పంపుహౌస్ డిజైన్ మార్పులతో నీటి సేకరణ సామర్థ్యం తగ్గిందని, కల్వకుర్తి పంపుహౌస్‌లోనూ సమస్యలు తలెత్తాయని తెలిపారు. సరైన సర్వేలు, స్పష్టమైన సోర్స్ పాయింట్ లేకుండా ఏడుల నుంచి నీటిని తీసుకొస్తామని ప్రకటించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనన్నారు.
కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 80 శాతం పూర్తయిన బస్వాపూర్ రిజర్వాయర్‌ను పూర్తి చేస్తే గోదావరి జలాలను శివన్నగూడెం, డిండి ప్రాంతాలకు తరలించే అవకాశం ఉందన్నారు. మల్లన్నసాగర్ నుంచి బస్వాపూర్ మీదుగా నీటిని మళ్లించవచ్చని, ప్రత్యామ్నాయ మార్గాలను కూడా పరిశీలించాలని సూచించారు. గోదావరి జలాలను వినియోగించుకోకుండా కృష్ణా నీళ్ల కోసం రెండు జిల్లాల మధ్య పంచాయితీ పెట్టడం సరికాదన్నారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రాజెక్టుల విషయంలో తప్పులు చేసిందని, ఆ నిర్ణయాల్లో తాను భాగస్వామిగా ఉన్నందుకు క్షమాపణ చెబుతున్నానని కవిత పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. నల్గొండలో ఫ్లోరైడ్ సమస్య శాశ్వతంగా తొలగాలంటే గోదావరి జలాలు ప్రతి ప్రాంతానికీ చేరాలని, అవసరమైన చోట రిజర్వాయర్లు నిర్మించాలని అభిప్రాయపడ్డారు.
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రేసుగుర్రం అనుకుంటే కీలుగుర్రంగా మారిపోయారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ నాన్ పర్ఫార్మింగ్ అసెట్‌గా మిగిలిపోయిందని, ప్రజా సమస్యలపై పోరాడుతూ పరిష్కార మార్గాలు చూపుతున్నది తమ పార్టీయేనని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని, నాగార్జునసాగర్ పరిధిలోని అసంపూర్తి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.
రైతులకు నీరు, యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కరువు పరిస్థితులు ఏర్పడితే రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గోదావరి--కావేరి అనుసంధానాన్ని తుపాకులగూడెం వద్ద చేపట్టాలని సూచించారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజల కోసం పోరాడుతున్న తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కవిత కోరారు.

రాహుల్ వస్తే నల్లజెండాలతో నిరసన



దీపావళి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ పాదయాత్రలు

హైదరాబాద్, నేటిధాత్రి:
దీపావళి తర్వాత 'ప్రజాస్వామ్య పరిరక్షణ' నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ పాదయాత్రలు చేపడతామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. రాహుల్‌గాంధీ తెలంగాణకు వస్తే నల్లజెండాలతో నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారి సమస్యలను విస్మరించి ఢిల్లీలో రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కరువు వేళ మంత్రులకు హెలికాప్టర్ పర్యటనలా?

రైతుల గోస పట్టదా?.. ప్రజాధనం దుబారా: వద్దిరాజు



ఖమ్మం, నేటిధాత్రి:
రాష్ట్రంలో రైతులు పంట నష్టాలతో అల్లాడుతుంటే మంత్రులు హెలికాప్టర్లలో పర్యటిస్తూ ప్రజాధనాన్ని దుబారా చేస్తున్నారని బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు. ప్రారంభోత్సవాలకు హెలికాప్టర్లు వాడుతున్న ప్రభుత్వం.. పంట నష్టాల పరిశీలనకు ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలిసి ఖమ్మంలో మాట్లాడిన ఆయన.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బాధిత రైతులకు తక్షణమే పరిహారం అందించాలని, రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు.





Bandi Sanjay to Embark on New 'Padayatras' Soon

- ‘Maha Padayatra’ in Karimnagar Proves Successful
- Plans for ‘Padayatras’ Tailored to Local Conditions in Each District
- Party Leadership Strategizes Five Major ‘Maha Padayatras’



- Bandi Sanjay Gains Recognition as a ‘Mass Leader’
- Previous ‘Praja Sangrama Yatra’ Campaigns Received Strong Public Response
- A Leader Capable of Positioning the BJP as a Viable Alternative to the Congress
- Bandi Sanjay Poses a Significant Challenge to the BRS
- A Leader Ready to Go Head-to-Head with Revanth

NetiDhathri , Hyderabad :

Bandi Sanjay Kumar is likely to launch a new series of extensive ‘padayatras’ (foot marches), following the model of his previous state-wide ‘Praja Sangrama Yatra.’ During his time in the opposition, he conducted the ‘Praja Sangrama Yatra’ in five phases against the then-BRS government. Although he currently serves as the Union Minister of State for Home Affairs, he is set to initiate a new phase of political mobilization—dubbed a ‘Maha Padayatra’—in the first week of November 2026. This move aims to further strengthen the BJP in Telangana and protest against the policies of the ruling Congress party. In opposition to the policies of the current Congress government in Telangana and with the aim of further strengthening the BJP in the state, Bandi Sanjay—under the banner of the BJP—launched a new mass movement in the form of a ‘Maha Padayatra’ (grand foot march) in the first week of November 2026 (beginning on November 5 in Karimnagar). Led by Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar, the ‘Maha Padayatra’ was held in Karimnagar on November 5, 2026, under the rallying cry: “Loktantra Bachao – Arachakata Hatavo” (Save Democracy – End Anarchy). The march covered a distance of approximately 1.5 kilometers, starting from Gandhi Chowk at Karkhanagadda in Karimnagar city and proceeding through Tower Circle and Shastri Road, concluding at the ‘Kaman’ (arch/gateway). The BJP organized this event to support the process proposed by the Union government and to counter the false propaganda being spread by the Congress party and the INDIA alliance. Along with Bandi Sanjay, the event saw the participation of national-level BJP leaders, the local Mayor, the Deputy Mayor, corporators, representatives of the Mahila Morcha (women’s wing), a large number of youth, and party cadre.

Adapting to the situation in key districts...

Moving away from the previous approach of a single, long-duration, continuous padayatra (foot march), a new strategy has been devised to conduct a series of maha padayatras (grand foot marches) or maha rallies in various key districts across Telangana, tailored to the current circumstances. As part of this strategy, Bandi Sanjay successfully led maha padayatras—joined by Union Home Minister Amit Shah in Hyderabad on November 2, 2026, followed by events in Nirmal on November 3 and Karimnagar on November 5. These padayatras were designed around the slogan “Loktantra Bachao - Arachakata Hatavo” (Save Democracy - End Anarchy), aimed at supporting the initiatives of the Union Government and protecting democracy within the state. Drawing inspiration from his previous Praja Sangrama Yatra, Bandi Sanjay has already relaunched a series of padayatras across Telangana, with plans to expand these efforts to the remaining districts in the coming days.

Five Grand Maha Padayatras

Rather than a single, long, continuous padayatra as seen in the past, the BJP leadership has strategically decided to organize a total of five grand maha padayatras (or maha rallies), designed to cover diverse regions across Telangana. This series, which has already commenced in the Hyderabad, Nirmal, and Karimnagar regions, will continue across other key districts in the coming months. The plans for these upcoming tours involve not only state-level leaders but also key national figures—such as BJP National General Secretary Sunil Bansal and Nitin Nabin—along with Union Ministers, who will participate directly in events across various district clusters. The primary agenda for these tours in the coming months is to counter the false propaganda spread by the Congress party and the INDIA alliance. These tours will serve as a platform to raise public awareness on issues such as the implementation of the Women’s Reservation Bill and the delimitation of constituencies. Bandi Sanjay will travel extensively through these tours to address criticisms from the opposition regarding the revision of electoral rolls and to prepare the party cadre at the village and booth levels for the upcoming elections. Given that Bandi Sanjay currently serves as a Union Minister of State for Home Affairs, the ‘Maha Padayatra’ (grand foot march) will be intensified over the coming months—scheduled strategically during weekends and in specific phases—to ensure that these activities do not interfere with his parliamentary commitments or official responsibilities.

Bandi Sanjay: A Formidable Mass Leader

Bandi Sanjay Kumar is a mass leader who has left a strong imprint on Telangana politics. Given the successes the BJP achieved during his previous tenure as the state party president—and the renewed vigor he instilled in the cadre—there is now significant discussion in political circles regarding the potential positive impact of entrusting him with the state party leadership once again. Bandi Sanjay’s political style is defined by an aggressive approach. When he first took the helm of the Telangana BJP in 2020, he brought a new sense of dynamism to the party. His hallmark is an uncompromising struggle against the ruling party while serving in the opposition. By personally intervening whenever an incident occurred on the ground—no matter how small—and offering reassurance to party workers, he earned their unwavering trust. It is widely believed that if he were to be given the reins of the state unit again, it would reignite enthusiasm among the currently listless cadre and swiftly prepare the party ranks for the electoral battle. During his previous tenure as president, the BJP emerged as a viable alternative political force in Telangana; his strategies were instrumental in transforming the party—which had previously held only a nominal presence—into a serious contender for power. The victories achieved by the BJP in the Dubbak and Huzurabad by-elections were made possible under the leadership of Bandi Sanjay. In the Greater Hyderabad Municipal Corporation (GHMC) elections, the BJP delivered a strong challenge to the ruling party by unexpectedly winning 48 seats. Furthermore, the ‘Praja Sangrama Yatra’—a foot march (padyatra) undertaken by Bandi Sanjay—helped bridge the gap between the people and the BJP at the grassroots level. By engaging directly with the public and learning about their concerns firsthand, he was instrumental in steadily boosting the party’s standing.

Strong Connection with the Grassroots

Bandi Sanjay’s mass appeal among the general public—especially the youth—is a major asset for the party. Having risen from the grassroots level—serving as a municipal corporator, then as an MP, and currently as a Union Minister—he possesses a thorough understanding of ground-level realities. He is consistently at the forefront of highlighting issues such as unemployment, the challenges faced by farmers, and shortcomings in the implementation of public welfare schemes. If entrusted with state-level leadership, he could leverage his past successes to address existing flaws and devise a strategic roadmap to guide the party toward power. With his background in the RSS and ABVP, Bandi Sanjay stands as a testament to hard work and dedication. His proven track record—having previously transformed the party from a negligible presence into a formidable force—instills confidence that, if given the reins, he would work tirelessly to bring the BJP to power in Telangana.

The Potential of a Second ‘Maha Sangrama Yatra’

Should a “Maha Padayatra” (Praja Sangrama Yatra) be launched once again under the leadership of Bandi Sanjay Kumar, it is highly likely to elicit an unprecedented and enthusiastic response from the public. The massive crowds seen recently at the ‘Maha Padayatra’ (grand foot march) organized by the BJP across various parts of Telangana—including cities like Hyderabad, Nirmal, and Karimnagar—serve as a direct testament to this. A major advantage for this march is Bandi Sanjay’s image as a “mass leader” on the ground. His aggressive style of speaking and his uncompromising fighting spirit resonate strongly with the youth. Should the Padayatra resume, young people and the unemployed—who are dissatisfied with government policies—would likely show great enthusiasm to join him. By focusing on public grievances—such as the hardships faced by farmers, flaws in the implementation of welfare schemes, and various local issues—and taking these concerns directly to the people, his march could transform into a genuine public struggle. The public would perceive this as a robust platform to challenge the government at the grassroots level. Furthermore, by exposing the failures of the ruling party, the BJP stands a better chance of being viewed by the people as a formidable alternative political force.

A Boost for the Cadre

It is well known that the previous ‘Praja Sangrama Yatra’ transformed the face of the BJP in Telangana. Launching a similar initiative once again would infuse tremendous enthusiasm even among the currently listless party workers. By directly engaging with every village and ward, Bandi Sanjay’s outreach would significantly strengthen the party’s grassroots network. It would bridge the gap between the leadership and the rank-and-file, effectively turning the party into a militant ground force ready for the electoral battle. Bandi Sanjay’s yatras are not limited to mere political criticism; they are deeply intertwined with local sentiments and cultural symbols—as evidenced by his past practice of commencing such journeys from significant religious sites like the Bhagyalakshmi Temple or Yadadri. This fosters an emotional connection with the public, allowing even those beyond the immediate political sphere to express their solidarity. In short, if Bandi Sanjay were to return to the streets with a full-scale *padyatra* (foot march), the public response would undoubtedly be massive. Such a move would pave the way for new political equations in Telangana and provide an unstoppable momentum to the BJP’s campaign in its quest for power.

Strong Response to Previous ‘Praja Sangrama Yatra’ Phases

The ‘Praja Sangrama Yatra’ (People’s Struggle March) undertaken by Bandi Sanjay Kumar stands as a milestone in Telangana politics. While this extensive padyatra—conducted in five phases—received a significant response across the state, it garnered an exceptionally high level of public support and political momentum in certain specific districts and regions. In Karimnagar, Bandi Sanjay’s home district and primary political base, the yatra was met with an overwhelming reception from the people. The concluding meeting of the first phase took place on a massive scale in Husnabad. During the Huzurabad by-election, the response the yatra received in that region laid a strong foundation for the party’s victory. The fifth phase concluded with a grand public meeting in Karimnagar, which drew a massive crowd; the party cadre across nearly all assembly constituencies within the Karimnagar Lok Sabha segment—such as Choppadandi, Vemulawada, and Jagtial—extended unwavering support. The political atmosphere heated up significantly when the third phase of the Praja Sangrama Yatra* entered the undivided Warangal district. As the march passed through areas like Station Ghanpur and Palakurthi in the Jangaon district, it led to major confronta tions and heightened tensions with members of the then-ruling party (BRS). It was also in this region that Bandi Sanjay was arrested. These tensions only added to the hype surrounding the yatra (foot march), drawing large crowds to the streets in his support. A massive public meeting held at the Bhadrakali Temple in Warangal—marking the conclusion of the third phase—attracted hundreds of thousa nds of people, significantly boosting the BJP’s standing in Northern Telangana. The undivided Nalgonda and Yadadri-Bhongir districts are traditionally considered strongholds of the Congress or Left parties; however, the response received when the third phase commenced at the Yadadri Lakshmi Narasimha Swamy Temple took political analysts by surprise. Rural residents and handloom weavers (in the Pochampally region) strongly resonated with Bandi Sanjay’s speeches, which addressed issues such as fluoride contamination and the hardships faced by local farmers. The second phase of the yatra began at the Jogulamba Shakti Peetham in Alampur, Mahabubnagar district. Defying the perception that the BJP lacked a strong foothold in Southern Telangana, the ‘Rachabanda’ (community interaction) programs held in Gadwal, Narayanpet, and Mahabubnagar saw a large turnout of ordinary citizens and women, who came forward to voice their grievances. The fifth phase of the yatra commenced in Bhainsa, located in the Nirmal district (part of the undivided Adilabad district). Despite security concerns and the need for court clearances, this leg of the journey received an overwhelming response across the Nirmal, Mudhole, and Khanapur constituencies. People responded enthusiastically to Bandi Sanjay’s aggressive style, particularly in tribal areas and regions where Hindutva sentiment runs strong. Although the yatra—which began at the Bhagyalakshmi Temple in Hyderabad’s Old City—passed through Ranga Reddy, Medak, and Nizamabad, it elicited an exceptionally intense political response and a deep emotional connection in the districts of Karimnagar, Warangal (Jangaon), and Adilabad (Nirmal).

Impact on Other Parties

If key BJP leader Bandi Sanjay Kumar were to once again take full charge of the party’s state affairs or engage directly with the public through a “Maha Padayatra” (grand foot march), it would have significant strategic and political repercussions for other major political parties in Telangana. For the ruling Congress party, Bandi Sanjay could emerge as a formidable challenge. With his aggressive style, he is capable of effectively highlighting issues such as public dissatisfaction with the government, unemployment, and delays in the implementation of election promises—bringing these concerns to the forefront of public discourse. This would likely force the Congress into a defensive position. Such a campaign would help Bandi Sanjay establish the BJP as the primary adversary to the Congress on the ground, potentially consolidating the anti-Congress vote bank in his favor. To counter his mass appeal, the Congress would be compelled to deploy its own strong, mass-based leaders to the grassroots level. Political analysts suggest that the BRS party would be the most significantly affected by Bandi Sanjay’s return to active politics. At a time when the BRS is striving to position itself at the forefront of the opposition against the Congress government, the entry of Bandi Sanjay into the fray risks shifting that political momentum toward the BJP. In regions where the BRS is currently lackluster, the aggressive approach of Bandi Sanjay could increasingly attract second-tier leaders or party workers toward the BJP. Previously, during Bandi Sanjay’s tenure, the BRS suffered significant setbacks in the Dubbak and Huzurabad by-elections. If he were to take the reins once again, Telangana politics would shift into a clear three-way contest, forcing the BRS to struggle even harder to safeguard its traditional vote bank.

A Shift in the Political Narrative

Bandi Sanjay’s style plays a crucial role in shaping the ‘narrative’—that is, defining the terms of political discourse—within Telangana. His public outreach tours (yatras) have the potential to shift the state’s political focus toward a direct contest between the Congress and the BJP. By blending emotionally charged Hindutva sentiments with local issues, he creates a political climate that encourages even neutral voters—who might otherwise lean toward other parties—to consider the BJP. Political analysts suggest that if Bandi Sanjay Kumar implements a comprehensive action plan, it would pose a formidable challenge to the Congress (as the primary opposition) and create a critical situation for the BRS, forcing the latter to fight to preserve its very existence and its cadre base. Bandi Sanjay’s political style is defined by its intense aggression; his active involvement would instantly transform the state’s political discourse. His sharp, scathing critiques of government policies and his organized protests serve to heat up the political atmosphere. Furthermore, he commands an extraordinary level of popularity and appeal among the BJP’s grassroots-level cadre. Entrusting him with responsibilities once again would re-energize the currently listless party workers and spark unease within the camps of rival parties. His past strategies were successful in effectively conveying to the public that it is the BJP—not the BRS—that poses the real challenge to the Congress. Should that scenario repeat itself, it is certain that the vote banks of other parties will suffer a significant dent.

నాయి బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి నూతన కమిటీ శ్రీకారం



మంచిర్యాల, నేటిధాత్రి: మంచిర్యాల పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. నాయి బ్రాహ్మణుల ఐక్యత,అభ్యున్నతి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, సభ్యుల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా ఐరిపెల్లి కనకయ్య,అధ్యక్షులుగా మోలుమూరి రాజు,ప్రధాన కార్యదర్శిగా కురిమిళ్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కంది సత్యం,రాచకొండ శంకర్, ఐరిపెల్లి భూపతి,కోశాధికారిగా జంపాల వెంకటేష్ బాధ్యతలు స్వీకరించారు.వీరితో పాటు నూతన కమిటీ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షులు సందిల్ల శంకర్,జిల్లా అధ్యక్షులు ఐరిపెల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రయ్య,ఉపాధ్యక్షులు విజిగిరి శ్రీనివాస్,యువజన అధ్యక్షులు సత్యం తదితరులు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్య అతిథిగా మంచిర్యాల కార్పొరేటర్ తూముల నరేష్ పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.సంఘం అభివృద్ధికి,నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి నూతన కమిటీ ఐక్యంగా పనిచేయాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు.

చిట్యాల మండల క్రికెట్ టోర్నీలో విజయకేతనం ఎగరవేసిన మొగుళ్లపల్లి జట్టు



మొగులపల్లి, నేటిధాత్రి:
హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో మొగుళ్లపల్లి ఘన విజయం – స్నేహ యూత్ జట్టు మొగుళ్ళపల్లి నేటి ధాత్రిజయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో నిర్వహించిన క్రికెట్ క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ క్రీడోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో మొగుళ్లపల్లి మరియు చిట్యాల జట్లు తలపడ్డాయి. హోరాహోరీగా, ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో మొగుళ్లపల్లి జట్టు అద్భుతమైన ఆటతీరును కనబరిచింది. ప్రత్యర్థి చిట్యాల జట్టుపై ఘన విజయం సాధించి విజయకేతనం ఎగరవేసింది. ఈ విజయంతో మొగుళ్లపల్లి జట్టు చాంపియన్ గా నిలిచింది.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



గీసుకొండ, నేటిధాత్రి: ఆపదలో ఉన్న పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. గౌరవ పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం గీసుగొండ మండలం శాయంపేట(హ) గ్రామానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుడు ఎండీ అజారుద్దీన్‌కు ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేద ప్రజలు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తూ వారికి అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జూల రమేష్, మాజీ ఎంపీటీసీ కాగిత భిక్షపతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంత ప్రకాశ్, వార్డు సభ్యుడు సుధమళ్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పేరుతో అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ

బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవు

స్పందించిన గీసుగొండ ఇన్‌చార్జి ఎంపీడీఓ, ఎంపీఓ శ్రీధర్



గీసుగొండ, నేటిధాత్రి: సామాజిక భద్రతా పింఛన్ల మంజూరు కోసం లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ చేపడతామని గీసుగొండ ఇన్‌చార్జి ఎంపీడీఓ, ఎంపీఓ శ్రీధర్ తెలిపారు. పింఛన్ల పేరుతో ఒక్కొక్కరి నుంచి రూ.1,300 నుంచి రూ.1,500 వరకు వసూలు చేస్తున్నారంటూ ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన పేదలకు అందాల్సిన ప్రయోజనాల కోసం ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, అక్రమంగా వసూలు చేసినట్లు తేలితే బాధితులకు ఆ మొత్తాన్ని తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ వసూళ్ల వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత ఉందనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని, ఆరోపణలు నిజమని తేలిన పక్షంలో బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదలకు అందాల్సిన ప్రభుత్వ పింఛన్ల విషయంలో అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శ్రీధర్ స్పష్టం చేశారు.

ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న చదువు అన్నా రెడ్డి

ప్రభుత్వ హామీలు అమలు చేయాలని డిమాండ్



మొగుళ్లపల్లి, నేటిధాత్రి: తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మొగుళ్లపల్లి మండలంలో ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఒక నాయకుడు నిరంతరం శ్రమిస్తున్నారు. ఆయనే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి.

లాఠీ దెబ్బలను ఎదుర్కొన్న ఉద్యమకారుడు:

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువకులు వీధుల్లోకి వచ్చి పోరాడిన రోజుల్లో చదువు అన్నా రెడ్డి ముందు వరుసలో నిలిచారు. ఉద్యమ సమయంలో జరిగిన అనేక నిరసన కార్యక్రమాలు, రాస్తారోకోలు, విద్యాసంస్థల బంద్ లలో చురుకుగా పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసుల లాఠీ దెబ్బలను కూడా ఎదుర్కొన్నారని స్థానిక ఉద్యమకారులు గుర్తు చేస్తున్నారు. నికార్సయిన తెలంగాణ వాదిగా మండలంలో ఆయనకు గుర్తింపు ఉంది.

రాష్ట్రం వచ్చాక కూడా వదలని బంధం:

సధారణంగా రాష్ట్రం సిద్ధించాక చాలా మంది ఉద్యమాన్ని మరిచిపోయారు. కానీ చదువు అన్నా రెడ్డి మాత్రం ఉద్యమకారులతో తన అనుబంధాన్ని మరింత పెంచుకున్నారు. మొగుళ్లపల్లి మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న ఉద్యమకారులను పరామర్శిస్తున్నారు. వారి కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన గుర్తింపు కార్డులు, ఇతర సంక్షేమ ఫలాలు వారికి అందేలా దరఖాస్తులు చేయిస్తూ, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.తాజాగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మొగుళ్లపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చదువు అన్నా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ కోసం తమ జీవితాలను, చదువులను, ఉద్యోగ అవకాశాలను వదులుకున్న ఉద్యమకారులు నేడు పట్టించుకునే నాథుడు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిజమైన ఉద్యమకారులందరినీ గుర్తించి, వారికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని, నెలవారీ పెన్షన్ సౌకర్యం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.మండల కమిటీ బలోపేతం – యువతకు స్ఫూర్తి:లిమండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక చదువు అన్నా రెడ్డి మండల కమిటీని పూర్తిగా బలోపేతం చేశారు. ప్రతి గ్రామం నుండి యువ ఉద్యమకారులను గుర్తించి ఫోరం లో చేరుస్తున్నారు. ఉద్యమకారుల ఐక్యతే తమ బలమని, ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వం దిగి వస్తుందని చెబుతూ వారిని ఏకతాటిపైకి తెస్తున్నారు.నిస్వార్థంగా, ఎలాంటి ఆశించకుండా ఉద్యమకారుల కోసం పని చేస్తున్న చదువు అన్నా రెడ్డి సేవలను మండలంలోని సీనియర్ ఉద్యమకారులు, యువత అభినందిస్తున్నారు. ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించడంలో ఆయన చేస్తున్న కృషి నిజంగా అభినందనీయమని పలువురు కొనియాడుతున్నారు.

వ్యాపారుల నుంచి వసూళ్లు సరే- మహిళలకు టాయిలెట్లు కరువే!



కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రము, గోపాలరావుపేట గ్రామాలలో నిర్వహించే వారసంతల్లో టెండర్ల ద్వారా వ్యాపారులకు అప్పగించడం జరిగిందని వ్యాపారులు తెలిపారు. వ్యాపారుల నుంచి ఒక్కొక్కరి వద్ద నుంచి రుసుములు వసూలు చేస్తూ రసీదు ఇస్తున్నట్లు తెలిపారు. వారసంతల నిర్వహణకు సంబంధించి గ్రామపంచాయతీలు టెండర్ల ద్వారా ఇతరులకు కేటాయింపులు చేపడుతున్నప్పటికీ, అక్కడికి వచ్చే మహిళలకు కనీస మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. కూరగాయల వ్యాపారులు మొదలుకొని ఇతర చిరు వ్యాపారుల వరకు రుసుములు చెల్లిస్తూ వ్యాపారాలు నిర్వహిస్తున్న పరిస్థితుల్లో, వివిధ గ్రామాల నుండి వారసంతకు వచ్చే మహిళలకు కనీసం టాయిలెట్ సదుపాయం కల్పించలేకపోవడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రతి వారసంత నిర్వహించే రోజుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతల్లో గడిపే మహిళలు అత్యవసర సమయంలో మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధ మహిళలు, చిన్నపిల్లలతో వచ్చే తల్లుల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. వ్యాపారుల నుంచి వసూలు చేస్తున్న రుసుములకు సంబంధించి అధికారిక రసీదులు ఇస్తున్నారా ఈ వసూళ్లకు సంబంధించిన ఆదాయం గ్రామపంచాయతీ ఖాతాల్లో జమ అవుతోందా టెండర్ ద్వారా హక్కులు పొందిన వ్యక్తులకు అప్పగించిన బాధ్యతలేమిటి మహిళల కోసం మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణకు టెండర్ నిబంధనల్లో ఏమైనా షరతులు ఉన్నాయా అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.



వసూళ్ల విషయంలో ఉన్న శ్రద్ధ.. మహిళల కనీస సౌకర్యాల విషయంలో ఎందుకు కనిపించడం లేదు?- మిరియాల సత్యనారాయణ రెడ్డి.....

మహిళలకు మరుగుదొడ్లు కల్పించడం ఏదో అదనపు సౌకర్యం కాదు. వారి గౌరవం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన ప్రాథమిక అవసరం. గ్రామపంచాయతీలు, సంబంధిత అధికారులు ఈఅంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే ప్రత్యేక మహిళల మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, అలాగే రెండు వారసంతలకు సంబంధించిన టెండర్ ఒప్పందాలు, వసూళ్ల వివరాలు, పంచాయతీ ఆదాయ వ్యయాలు, పారిశుధ్య నిర్వహణపై పారదర్శకంగా వివరాలు వెల్లడించాలని,ప్రజల నుంచి రుసుములు వసూలు చేయడమే బాధ్యత కాదు.. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం కూడా స్థానిక సంస్థల బాధ్యత కాదా? మహిళల గౌరవానికి ఇప్పటికైనా ప్రాధాన్యత ఇస్తారా? అని పత్రిక ముఖముగా అధికారులను ప్రశ్నిస్తున్నాడు. కావున అధికారులు ఇప్పటికైనా మేలుకొని మహిళల గౌరవం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన ప్రాథమిక హక్కును కాపాడవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

చిన్నారుల కంటి చూపునకు భరోసా.. 'సురక్షిత కళ్లతో సురక్షిత దీపావళి'

బాణసంచా ప్రమాదాల్లో గాయపడిన 15 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత వైద్యం....

ప్రథమ చికిత్స నుంచి అవసరమైతే శస్త్రచికిత్స వరకు ఉచిత సేవలు...

నవంబర్ 4 నుంచి 14 వరకు దేశవ్యాప్తంగా 200కు పైగా కేంద్రాల్లో అమలు....



హనుమకొండ, నేటిధాత్రి: దీపావళి వేడుకల్లో బాణసంచా కారణంగా చిన్నారుల కంటి చూపుకు ప్రమాదం వాటిల్లకుండా వాసన్ ఐ కేర్ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సేఫ్ ఐస్.. సేఫ్ దీపావళి' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా బాణసంచా పేలుళ్ల వల్ల కంటి గాయాలకు గురైన 15 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించనుంది. ప్రథమ చికిత్స నుంచి అత్యవసర వైద్యం, అవసరమైన శస్త్రచికిత్సల వరకు ఉచితంగా చికిత్స అందించనున్నట్లు సంస్థ ప్రకటించింది. ASG హాస్పిటల్ లిమిటెడ్‌లో భాగమైన వాసన్ ఐ కేర్ ఈ కార్యక్రమాన్ని నవంబర్ 4 నుంచి 14వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 95కు పైగా నగరాల్లోని 200కు పైగా వాసన్ ఐ కేర్,-ూూ+ కంటి ఆసుపత్రులలో అమలు చేయనుంది. సంస్థ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఈ సేవలను అందించనున్నారు. అయితే కళ్లద్దాలు తదితర ఆప్టికల్ ఉత్పత్తులు ఉచిత సేవల్లో భాగం కావని స్పష్టం చేసింది.

చిన్న నిర్లక్ష్యం.. జీవితాంతం చూపు కోల్పోయే ప్రమాదం... ప్రతి దీపావళి సందర్భంగా బాణసంచా కారణంగా కంటి గాయాల కేసులు పెరుగుతున్నాయని, బాధితుల్లో చిన్నారుల సంఖ్య గణనీయంగా ఉంటోందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కంటిలోని కార్నియా తదితర భాగాలకు గాయాలయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. గాయం జరిగిన వెంటనే వైద్యులను సంప్రదించకపోతే చూపుపై శాశ్వత ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కంటికి గాయం అయిన తొలి గంటల్లోనే నిపుణుల చికిత్స అందించడం కీలకమని సూచిస్తున్నారు.గత ఏడాది దీపావళి సందర్భంగా తమ ఆసుపత్రుల ద్వారా బాణసంచా ప్రమాదాల్లో కంటి గాయాలకు గురైన 500 మందికి పైగా చిన్నారులకు చికిత్స అందించినట్లు సంస్థ వెల్లడించింది. ASG హాస్పిటల్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ డాక్టర్ అరుణ్ సింగ్ మాట్లాడుతూ.. దీపావళి అంటే పిల్లలకు ఎంతో ఇష్టమైన పండుగని, అయితే బాణసంచా కాల్చే సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం వారి కంటి చూపును దెబ్బతీసే ప్రమాదం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను దగ్గరుండి పర్యవేక్షించాలని, ప్రమాదం జరిగిన వెంటనే కంటి వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. ASG హాస్పిటల్ లిమిటెడ్, వాసన్ ఐ కేర్ దక్షిణ భారత విభాగం సీఓఓ డాక్టర్ కె. కమల్ బాబు మాట్లాడుతూ.. బాణసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కంటికి గాయం జరిగితే ఆలస్యం చేయకుండా సమీపంలోని కంటి ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.



కంటి భద్రతకు ఐదు జాగ్రత్తలు.... బాణసంచా వెలిగించేటప్పుడు సురక్షిత దూరం పాటించాలి. పొడవైన అగరబత్తిని ఉపయోగించి వెలిగించిన వెంటనే వెనక్కి వెళ్లాలి. పిల్లలు, పెద్దలు బాణసంచా కాల్చేటప్పుడు రక్షణ కళ్లద్దాలు ధరించాలి.పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు బాణసంచా కాల్చాలి. వారిని ఒంటరిగా వదలకూడదు.బాణసంచా వెలిగించేటప్పుడు దానిపైకి వంగకూడదు. పేలకుండా మిగిలిన వాటిని మళ్లీ వెలిగించే ప్రయత్నం చేయకూడదు.కంటికి గాయం అయితే రుద్దకూడదు. వెంటనే వైద్యులను సంప్రదించాలి.

కంటికి గాయమైతే ఏం చేయాలి?.... చిన్నారిని ప్రశాంతంగా ఉంచాలి. గాయపడిన కంటిని రుద్దడం, ఒత్తిడి చేయడం చేయకూడదు. కంటిలో ఏదైనా వస్తువు ఇరుక్కుంటే స్వయంగా తొలగించే ప్రయత్నం చేయరాదు. నీటిని బలంగా చిమ్మి కడగడం, కాటుక, ఆయింట్‌మెంట్లు, కంటి చుక్కలు లేదా ఇంటి చిట్కాలు ఉపయోగించడం వంటివి చేయకూడదు. కంటిపై ఒత్తిడి పడకుండా శుభ్రమైన రక్షణ కవచాన్ని సున్నితంగా ఉంచి వెంటనే కంటి వైద్య కేంద్రానికి తీసుకెళ్లాలి.

హెల్ప్‌లైన్ నంబర్: 1800 5713 333

ఉచిత వైద్య సేవలు, సమీపంలోని పాల్గొనే ఆసుపత్రుల వివరాల కోసం కుటుంబ సభ్యులు 1800 5713 333 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని వాసన్ ఐ కేర్ తెలిపింది. దీపావళి ఆనందం చిన్నారుల జీవితాల్లో చీకట్లు నింపకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

పల్లెల్లో పైసల కోసం పడిగాపులు



లాస్ట్ విడత ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల కోసం లబ్ధిదారుల ఎదురుచూపులు

పరకాల, నేటిధాత్రి: పరకాల నియోజకవర్గం లోగల పల్లెల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు చివరి విడత బిల్లుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాయి. అయితే నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న,వివిధ దశల్లో ఉన్న లబ్ధిదారులకు చివరి విడత బిల్లులు అందకపోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు.ఇళ్ల నిర్మించుకునేందుకు చాలామంది తమ వద్ద ఉన్న డబ్బులతో పాటు అప్పులు చేసి మరీ పనులు కొనసాగించారు.ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులపై ఆశలు పెట్టుకుని నిర్మాణాలను పూర్తి చేసుకున్నారు.ప్రస్తుతం చివరి విడత నిధులు విడుదల కాకపోవడంతో మిగిలిన పనులు పూర్తి చేసుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అప్పుల భారం పెరుగుతుండటంతో లబ్ధిదారులు ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యం నెరవేరాలంటే లబ్ధిదారులకు సకాలంలో నిధులు అందించడం ఎంతో కీలకం ఇప్పటికే ఇళ్ల నిర్మాణాల కోసం ఖర్చు చేసిన లబ్ధిదారులకు చివరి విడత బిల్లులు విడుదల చేయడంలో జాప్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా బిల్లుల ప్రక్రియను వేగవంతం చేయాలని పేద కుటుంబాల సొంతింటి కలను మధ్యలోనే ఆగిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం, అదే స్థాయిలో బిల్లుల చెల్లింపులపైనా దృష్టి సారించాలని చివరి విడత బిల్లుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల ఆవేదనను అర్థం చేసుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ నిధులను విడుదల చేయాలని పేదల సొంతింటి కలను సంపూర్ణం చేసేలా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

విద్యార్థుల విజ్ఞాన వికాసానికి గ్రంథాలయం దోహదం

శాయంపేట పాఠశాలలో బమ్మెర పోతన గ్రంథాలయం ప్రారంభం

సొంత నిధులతో గ్రంథాలయం ఏర్పాటు చేసిన తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాస్



గీసుగొండ నేటిధాత్రి : విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించి, విజ్ఞానాన్ని విస్తరించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అకాడమిక్ ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ నోడల్ అధికారులు గాయపు లింగారెడ్డి, సోగాల అంజయ్య అన్నారు. మండలంలోని శాయంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన బమ్మెర పోతన గ్రంథాలయాన్ని వారు ప్రారంభించారు. పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చక్రవర్తుల శ్రీనివాస్ తన సొంత నిధులతో ఈ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ సందర్భంగా గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగత ఖర్చులతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.సోగాల అంజయ్య మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విజ్ఞానంతో పాటు ఆలోచనా శక్తి, వ్యక్తిత్వ వికాసం పెరుగుతాయని తెలిపారు. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయ ఏర్పాటుకు కృషి చేసిన ఉపాధ్యాయుడు చక్రవర్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించి, వారికి విస్తృతమైన విజ్ఞానాన్ని అందించాలనే సంకల్పంతో సొంత నిధులతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల ప్రయోజనమే లక్ష్యంగా ఈ గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. పుస్తకాలను వితరణ చేయాలనుకునే దాతలు, ఔత్సాహికులు ముందుకు వచ్చి గ్రంథాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లెపాక సరిత, అకాడమిక్ ప్యానెల్ సభ్యులు, ఉపాధ్యాయులు నుస్రత్ ఆరా, పద్మశ్రీ, జ్యోతి, రమణారెడ్డి, వనజ, రోజ్ మేరీ, ఖాజా పాషా, శశికళ, సుష్మా తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వివేకవర్ధని పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు



నరకాసుర వధ.. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో విద్యార్థుల సందడి

కేసముద్రం, నేటిధాత్రి: మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధని హై స్కూల్ లో శనివారం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరకాసుర వధ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో రాక్షసులతో యుద్ధం చేసే సన్నివేశాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రత్యేకత, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

5 కె రన్ విజయవంతం.

- మాదకద్రవ్యాల నిర్మూలన కోసం మహబూబాబాద్‌లో భారీ 5 కె రన్ 1,000 మందికి పైగా యువత, ప్రజల భాగస్వామ్యం
- డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. యువత తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలిఎమ్మెల్యే మురళీ నాయక్,
- మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి
- ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు,
- గంజాయి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలి.
- ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్



మహబూబాబాద్, నేటిధాత్రి: మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 5కె రన్ విజయవంతంగా ముగిసింది. »»Run Against Drugs -- Say NO To Drugs మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కలసి అడుగు వేద్దాం” అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు, ప్రజలు కలిపి సుమారు 1,000 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొన్నారు.మహబూబాబాద్ పట్టణంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ నుంచి ప్రారంభమైన 5ఖ రన్ బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా అయ్యప్ప దేవాలయం రోడ్డు, అక్కడి నుంచి తిరిగి బస్టాండ్ రోడ్డు మీదుగా పీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ వరకు కొనసాగింది. ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు తమ సంఘీభావాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు మురళీ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్, ప్రజా ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.



»»ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, ఉపాధి, లక్ష్య సాధనపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ఒక్క పోలీసు శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా యువతలో చైతన్యం తీసుకురావడం అభినందనీయమన్నారు.

»»ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతుందని, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహాలు, అలవాట్లపై తగిన శ్రద్ధ చూపాలని అన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం వంటి అంశాలపై సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని, సమాజంలోని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలన ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

»»ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం, ఆలోచనా విధానం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. యువత తమ జీవిత లక్ష్యాలపై దృష్టి పెట్టాలే తప్ప మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని సూచించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండటం మాత్రమే కాకుండా, ఇతరులను కూడా వాటికి దూరంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.జిల్లాలో ఎవరైనా గంజాయి వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా, అక్రమంగా రవాణా చేస్తున్నా లేదా మాదకద్రవ్యాల కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

»»డ్రగ్స్ సమాచారం కోసం పోలీస్ కంట్రోల్ నంబర్: 8712656999.... మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల సహకారంతోనే ఈ పోరాటాన్ని విజయవంతం చేయగలమని ఎస్పీ పేర్కొన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యంపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయని తెలిపారు.

»»జుంబా డ్యాన్స్ ప్రత్యేక ఆకర్షణ.... 5 కె రన్ లో భాగంగా నిర్వహించిన జుంబా డ్యాన్స్ కార్యక్రమం పాల్గొన్న వారిలో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. యువత, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను చాటారు. 5ఖ రన్‌లో ప్రతిభ కనబరిచిన విజేతలకు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ బహుమతులు అందజేసి అభినందించారు.

బాధితులకు భరోసా.. పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెంచాలి!

- కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా పకడ్బందీ దర్యాప్తు చేపట్టాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

మంచిర్యాల, నేటిధాత్రి: పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది గౌరవప్రదంగా, సున్నితత్వంతో వ్యవహరించాలని,వారికి అవసరమైన సహాయాన్ని అందించి పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం,విశ్వాసం పెంపొందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు.కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా పకడ్బందీ దర్యాప్తు చేపట్టి, బలమైన సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో సమర్పించాలని ఆదేశించారు.శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కోర్టు డ్యూటీ,కోర్టు లైజనింగ్ పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.బాధితులు తమ సమస్యల కారణంగా తీవ్ర మానసిక ఆందోళనలో ఉంటారని,వారిని మరింత ఇబ్బందులకు గురిచేయకుండా ఆప్యాయతతో,గౌరవంగా ఆదరించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.కోర్టు సమన్లను సకాలంలో అందజేయడంతో పాటు వాటి వివరాలను సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని,మూడేళ్ల అంతకంటే ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న వారెంట్ల అమలుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రొక్లమేషన్ ఆదేశాలను కూడా సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు.ఫిర్యాదుదారులు, బాధితులు,సాక్షులు నిర్దేశిత తేదీల్లో న్యాయస్థానాలకు హాజరయ్యేలా దర్యాప్తు అధికారులు,ప్రాసిక్యూషన్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.కేసుల దర్యాప్తులో నాణ్యత,పక్కా సాక్ష్యాధారాల సేకరణ,సాక్షుల హాజరు, సకాలంలో చార్జిషీట్ల దాఖలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం ద్వారా నేర నిరూపణ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.సాక్షుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలక్ట్రానిక్ ఆధారాలతో పాటు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు కూడా కేసుల నిరూపణలో కీలకమని తెలిపారు.దర్యాప్తును నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు న్యాయస్థానాల్లో విచారణ త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.విచారణ ప్రక్రియలో జాప్యం జరగకుండా సంబంధిత మేజిస్ట్రేట్‌లతో సమన్వయం చేసుకుంటూ కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు.దర్యాప్తు అధికారుల నిర్లక్ష్యం,విధుల్లో లోపాలకు తావులేకుండా ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.దర్యాప్తులో ఎదురయ్యే సమస్యలు, జాప్యానికి కారణమయ్యే అంశాలను సంబంధిత ఎస్ఐలు, ఇన్స్పెక్టర్ల దృష్టికి తీసుకెళ్లాలని, అవసరమైతే ఉన్నతాధికారుల స్థాయిలో తగిన సూచనలు, సహకారం అందిస్తామని తెలిపారు.కోర్టు విచారణలకు సంబంధిత అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.సమర్థవంతంగా విధులు నిర్వహించే సిబ్బందికి తగిన గుర్తింపు,ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు.బాధితులకు న్యాయం చేయడంతో పాటు పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బంది,కోర్టు లైజనింగ్ అధికారులను పోలీస్ కమిషనర్ శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్,వర్టికల్ ఇన్‌చార్జి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్,తాండూర్ సీఐ దేవయ్య, సీసీఆర్‌బీ ఎస్ఐలు ఉపేందర్, వినీత,సీసీ సందీప్,కోర్టు డ్యూటీ సిబ్బంది,కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.



అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి



- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచందర్ మాదిగ,
- టేకుమట్ల మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్

భూపాలపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని చలివాగు పరివాహక ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై అధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచందర్ మాదిగ, మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్ చేశారు. చలివాగు నుంచి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను వెంటనే నిలిపివేయాలని వారు కోరారు.

గుంతలను పూడ్చిన అధికారులు



కొడిమ్యాల, నేటిధాత్రి: గుంతలు తవ్వి నిర్లక్ష్యం ఎవరిది..? నేటి ధాత్రి కథనానికి స్పందన నేటి ధాత్రి దినపత్రికలో శనివారం రోజున వచ్చిన వార్త కు గురువారం రోజున సిసి రోడ్ మధ్యలో మరమ్మతుల గుంతలు నింపడం జరిగింది. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో ఎస్సీ కాలనీలో సిసి రోడ్ మధ్యలో మర్మంతుల కోసం గుంతలు నింపలేరని వార్తకి స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి, అధికారులు. నేటి ధాత్రి దినపత్రికను, ఆ వార్త రాసిన రిపోర్టర్ ను గ్రామ ప్రజలు అభినందిస్తూ ప్రజల సమస్యల పైన ఇదే దిన పత్రికలో చెప్యాల గ్రామంలో పలు సమస్యల పైన వార్తలు రాసిన సమస్యలను పూర్తిచేసిన సంఘటనలు చాలా ఉన్నాయి, ప్రజా సమస్యల పైన ఇలాంటి వార్తలు రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

నవాబ్‌పేట గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.



- 25 వాహనాలకు జరిమానా, 5 లీటర్ల గుడుంబా స్వాధీనం.

చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం పరిధిలోని నవాబ్‌పేట గ్రామంలో చిట్యాల సీఐ వై. సతీష్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ముమ్మరంగా ‘కార్డన్ అండ్ సెర్చ్’ ఆపరేషన్ నిర్వహించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యంగా పోలీసు బృందాలు ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. ఈ తనిఖీలలో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని, నిబంధనలు ఉల్లంఘించిన 25 ద్విచక్ర వాహనాలకు జరిమానా విధించారు. అలాగే గ్రామానికి చెందిన అనగాని విజయ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 5 లీటర్ల నాటుసారా (గుడుంబా)ను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారని, ఆమెపై కేసు నమోదు చేసినట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ వెల్లడించారు. అనంతరం గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో సిఐ గారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంట సమయం (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమైనదని, ఆ సమయంలో బాధితులకు తక్షణ ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి చేరిస్తే ప్రాణాలు కాపాడవచ్చని అధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ‘పీఎం రాహత్’ పథకం గురించి తెలియజేస్తూ, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడే వ్యక్తులకు ప్రభుత్వ పరంగా రూ. 25,000 నగదు ప్రోత్సాహకం అందుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలు, నూతన నేరాల (లేటెస్ట్ క్రైమ్స్) పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి, నాటుసారా వంటి మత్తు పదార్థాలకు యువత బానిసై చెడు మార్గాల వైపు వెళ్లవద్దని హితవు పలికారు. సోషల్ మీడియాలో అనవసరమైన, విద్వేషపూరితమైన లేదా ఆధారాలు లేని పోస్టులను పెట్టవద్దని, ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది గ్రామ ప్రజలు, 20 మంది పోలీస్ సిబ్బందితో పాటు మొగుళ్లపల్లి ఎస్సై ఎం. సురేష్, చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్, మరియు చిట్యాల ఎస్సై–2 ఓంపాల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో చట్టాన్ని ఉల్లంఘిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు హెచ్చరించారు.



ప్రభుత్వ కళాశాల లో ఘనంగా “నషా ముక్త్ భారత్” అవగాహన కార్యక్రమం.



చిట్యాల, నేటిధాత్రి: జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, చిట్యాలలో “నషా ముక్త్ భారత్” (మాదకద్రవ్య రహిత భారతదేశం) అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ముక్కా యుగంధర్ ఆధ్వర్యంలో, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హెచ్. కర్ణాజీ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా నషా ముక్త్ భారత్ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపక బృందంతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ముఖ్య అతిథి వై. సతీష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యపరమైన దుష్ప్రభావాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా ఇన్‌చార్జి శ్రీ సురేష్ గారు, మై భారత్ ప్రతినిధి శ్రీ వేల్పుల రాజకుమార్ మై భారత్ వాలంటీర్ మణికుమార్ పాల్గొన్నారు. అలాగే కళాశాలఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి విద్యార్థి మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని తన కుటుంబానికి, సమాజానికి చేరవేయాలని సూచించారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి -- ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపండి -- నషా ముక్త్ భారత్ నిర్మాణానికి కృషి చేయండి” అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

నవాబ్‌పేట గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.


- 25 వాహనాలకు జరిమానా, 5 లీటర్ల గుడుంబా స్వాధీనం.

చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం పరిధిలోని నవాబ్‌పేట గ్రామంలో చిట్యాల సీఐ వై. సతీష్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ముమ్మరంగా ‘కార్డన్ అండ్ సెర్చ్’ ఆపరేషన్ నిర్వహించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యంగా పోలీసు బృందాలు





ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. ఈ తనిఖీలలో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని, నిబంధనలు ఉల్లంఘించిన 25 ద్విచక్ర వాహనాలకు జరిమానా విధించారు. అలాగే గ్రామానికి చెందిన అనగాని విజయ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 5 లీటర్ల నాటుసారా (గుడుంబా)ను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారని, ఆమెపై కేసు నమోదు చేసినట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ వెల్లడించారు. అనంతరం గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో సిఐ గారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంట సమయం (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమైనదని, ఆ సమయంలో బాధితులకు తక్షణ ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి చేరిస్తే ప్రాణాలు కాపాడవచ్చని అధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ‘పీఎం రాహత్’ పథకం గురించి తెలియజేస్తూ, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడే వ్యక్తులకు ప్రభుత్వ పరంగా రూ. 25,000 నగదు ప్రోత్సాహకం అందుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలు, నూతన నేరాల (లేటెస్ట్ క్రైమ్స్) పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి, నాటుసారా వంటి మత్తు పదార్థాలకు యువత బానిసై చెడు మార్గాల వైపు వెళ్లవద్దని హితవు పలికారు. సోషల్ మీడియాలో అనవసరమైన, విద్వేషపూరితమైన లేదా ఆధారాలు లేని పోస్టులను పెట్టవద్దని, ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది గ్రామ ప్రజలు, 20 మంది పోలీస్ సిబ్బందితో పాటు మొగుళ్లపల్లి ఎస్సై ఎం. సురేష్, చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్, మరియు చిట్యాల ఎస్సై–2 ఓంపాల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో చట్టాన్ని ఉల్లంఘిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు హెచ్చరించారు.



30వ వార్డులో పడకేసిన పారిశుద్ధ్యం!

- నెల రోజులుగా శుభ్రం చేయని కాలువలు, రోడ్లు
- విధులకు కొందరు జంప్.. కమిషనర్ దృష్టి సారించాలి
- ఎమ్మార్పీఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు కొలకనూరి నిరంజన్ డిమాండ్

నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట పట్టణంలోని 30వ వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా లోపించిందని, మున్సిపల్ అధికారులు స్థానిక సమస్యలను పట్టించుకోవడం లేదని ఎమ్మార్పీఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు కొలకనూరి నిరంజన్ మాదిగ ఆరోపించారు. స్థానిక నివాసులతో కలిసి శుక్రవారం ఆయన వార్డులోని డ్రైనేజీలు, రోడ్లను పరిశీలించి అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులో గత నెల రోజులుగా కాలువలు, రోడ్లను శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి మురుగునీరు నిలిచిపోయిందని తెలిపారు. దీనివల్ల తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ దోమలు వ్యాపించి రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందన కరువైందని, వార్డుకు కేవలం ఒక మహిళ, ఒక పురుష కార్మికుడిని మాత్రమే కేటాయించామని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని మండిపడ్డారు.కొంతమంది అధికార పార్టీ కౌన్సిలర్లను అడ్డం పెట్టుకుని అనుభవం లేని వారికి జవాన్ బాధ్యతలు అప్పగించారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. శానిటేషన్ విభాగంలో ఒకరి స్థానంలో మరొకరు వస్తూ విధులు దుర్వినియోగం చేస్తున్నారని, మరికొందరు కార్మికులు కేవలం సంతకాలు పెట్టి కౌన్సిలర్ల చుట్టూ తిరుగుతూ ఉచితంగా జీతాలు పొందుతున్నారని విమర్శించారు. దీనివల్ల నిజాయితీగా పనిచేసే మిగతా సిబ్బందిపై పనిభారం పెరుగుతోందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ నూతన కమిషనర్ నరేష్ రెడ్డి స్పందించి, 30వ వార్డులో పేరుకుపోయిన మురుగును తక్షణమే తొలగించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరంజన్ డిమాండ్ చేశారు.





ఆల్ఫోర్స్ కళాశాలలో యువ సంవాద్ కార్యక్రమం



రామడుగు, నేటిధాత్రి: బీజేవైఎం రామడుగు మండల శాఖ అధ్యక్షులు దయ్యాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గోపాలరావుపేట గ్రామంలోని ఆల్ఫోర్స్ కళాశాలలో వికసిత్ భారత్ ఏ 2047 -- యువ సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్, బీజేపీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోదీ రవీందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా సంగ నరేష్ విద్యార్థులతో మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం, వారి ఆలోచనలు, నైపుణ్యాలు, బాధ్యతలపై విద్యార్థులతో చర్చించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, లక్ష్యసాధన దిశగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్, బీజేవైఎం నాయకులు బండారి శ్రీనివాస్, వేముండ్ల కుమార్, ఎడవెల్లి లక్ష్మణ్, గొనేపల్లి శేఖర్, ఆవుదుర్తి శ్రీకాంత్, ఉత్తేమ్ సాయి కుమార్, పుదూరి గంగరాజు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని సాగునీటి వసతులున్నా నేడు కరువు పరిస్థితులా

కాంగ్రెస్ ప్రభుత్వంపై గండు రామకృష్ణ విమర్శలు



పరకాల, నేటిధాత్రి: తెలంగాణలో 2014-15లో రూ.45 వేల కోట్లుగా ఉన్న పంటల విలువ 2018-19 నాటికి రూ.75 వేల కోట్లకు చేరిందని బీఆర్ఎస్ దామెర మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ(రాము)అన్నారు.అప్పటికి కాళేశ్వరం ప్రాజెక్టు,141 టీఎంసీల రిజర్వాయర్లు అందుబాటులో లేకున్నా వ్యవసాయ రంగం అభివృద్ధి సాధించిందని గుర్తుచేశారు.2023-24 నాటికి పంటల విలువ రూ.1.16 లక్షల కోట్లకు చేరి రికార్డు సృష్టించిందని తెలిపారు.ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు,రిజర్వాయర్లు,సాగునీటి వ్యవస్థ అందుబాటులో ఉన్నప్పటికీ పంటలు ఎండిపోవడం,సాగునీరు,తాగునీటి సమస్యలు తలెత్తడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు సాగునీరు అందించడంతో పాటు ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఆకలి తీర్చే భోజనం... ఆప్యాయత పంచే నాయకులు

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తక్కళ్లపల్లి రాజు

పూలే పాఠశాలలో తక్కళ్లపల్లి రాజు, ఎండీ రఫీ ఆకస్మిక తనిఖీ - నాణ్యమైన భోజనం అందించాలని సూచన....



మొగుళ్లపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలను కాంగ్రెస్ నాయకులు శనివారం సందర్శించారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు తక్కళ్లపల్లి రాజు, మండల అధ్యక్షుడు ఎండీ రఫీ పాఠశాలకు వెళ్లి వంట గది, కూరగాయల నిల్వ గదిని పరిశీలించారు. భోజన నాణ్యత, పరిశుభ్రతపై ఆరా తీశారు.అనంతరం విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని భోజనం చేశారు. విద్యార్థులతో మమేకమై భోజనం రుచి, మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు.

బైండ్ల పోతు రాజుల జిల్లా కార్యవర్గం మండల అధ్యక్షులు ఏకగ్రీవ తీర్మానం.



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎల్లమ్మ గుడిలో జరిగిన బైండ్ల పోతురాజుగా జిల్లా కార్యవర్గం మరియు మండల అధ్యక్షులుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గౌరవ సభ్యులు గొట్టే కరుణాకర్ గొట్టే రవీందర్ ఆధ్వర్యంలో జిల్లాలోని మండల సంఘం సభ్యుల ఆధ్వర్యంలోఏకగ్రీవ తీర్మానం చేశారు. రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా అధ్యక్షులుగా. చంద్రశేఖర్ ను. ప్రధాన కార్యదర్శిగా గొట్టే లింబయను. ఉపాధ్యక్షులు గా. గొట్టే దిలీప్. సహాయ కార్యదర్శిగా. గొట్టే రమేష్. జైంట్ కార్యదర్శిగా. రాజన్న అంజయ్య. రైటర్ గా. నాగార్జున. ఆర్గనైజర్ గా. రాజనర్సు జలంధర్. బాబు. కార్యవర్గ సభ్యులుగా. నాగరాజు కార్తీక్. హరికృష్ణ ప్రకాష్. సహాయ యాదగిరి. భూమయ్య. అంజయ్య. సురేందర్. నారాయణ. అందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని మండలాల వారిని కలుపుకొని పోతూ ఏదైనా అవసరం ఉన్నచో అందరితో సంప్రదించి. జిల్లాలోని సంఘ అభివృద్ధి చేస్తూ ఉంటామని. ఏదైనా సమస్య వచ్చినచో అందరిని కలుపుకొని పోతానని. ఈ సందర్భంగా తెలియజేస్తూ ఇట్టి జిల్లా కమిటీ రెద్దు సంవత్సరాలు ఉంటుందని ఎటువంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి ఏకగ్రీవ సమావేశంలో జిల్లా నీ ప్రతి గ్రామం నుంచి ప్రతి మండలం నుంచి సంఘ సభ్యులు కుల సంఘాల వారు అందరూ పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలియజేశారు.

పెండింగ్ దరఖాస్తులు,ఫైళ్ల పరిష్కారంలో వేగం పెంచాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల, నేటిధాత్రి: ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ దరఖాస్తులు,ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని నందర్శించి, ఆర్.డి.ఓ.శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నెం. 76 క్రింద వచ్చిన దరఖాస్తుల పురోగతి, జి.ఓ. నెం. 59 దరఖాస్తుల పరిష్కారం, భూసేకరణ ప్రక్రియ, భూ భారతి ఫైళ్ల పరిష్కారం,సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు.ఆయా అంశాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు,ఫైళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులు,ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దిష్ట గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ సంబంధిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రైతులు మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి: నాయకులు



కుకునూర్‌పల్లి, నేటిధాత్రి: సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం తిప్పారం మాతపల్లి కొనాయిపల్లి మేదినిపూర్ బొప్పాయిపల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను గ్రామాల సర్పంచులు పిట్టల మంజుల రాములు శ్రీలత సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు భద్రప్ప కన్నమైన సంపత్ లతో కలిసి కొనుగోల కేంద్రం ప్రారంభించడం జరిగింది రైతులు ప్రభుత్వం ఇస్తున్నటువంటి మద్దతు ధరలు విక్రయించుకొనుటకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ గోవిందరాజ్ ఏపీఓ మేదం ఆయా గ్రామాల మహిళా అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బుర్ర నవీన్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కోరే చరణ్ తుడుం ఎల్లం కోరే ఈశ్వరప్ప కోరే మల్లేశం కొండపాక శేఖర్ కానుగంటి శ్రీనివాస్ ముద్దాపురం కర్ణాకర్ ముద్దపురం పోచయ్య ముద్దపురం కిష్టయ్య వార్డ్ మెంబర్ తుడుం కనుక రాజ్ కొవ్వూరి కిష్టారెడ్డి ఉప సర్పంచ్ ఈసాల నవీన్ భోగి కరుణాకర్ కానుగంటి రేణుక ముద్దపురం సుజాత ముద్దపురం రామస్వామి ముద్దపురం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

వి బి జి రామ్ కార్యక్రమం పై మేట్స్ కు శిక్షణ కార్యక్రమం.



చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండలంలోని అన్ని గ్రామాలలోని వీబీజి రామ్ పైన మేట్స్ శిక్షణా కార్యక్రమం పైన మేట్ విధులు మరియు బాధ్యతలు, కూలీల హాజరు నమోదు, ఎన్ ఏం ఏం ఎస్ మొబైల్ యాప్ ద్వారా హాజరు ఫొటోస్ నమోదు, పనుల పర్యవేక్షణ తదితర పలు రకాల కొత్త కొత్త అంశంల పైన ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో సురేందర్ ఎంపీడీఓ మరియు మండల పంచాయతీ అధికారి శ్రీకాంత్, ఎండీ అబ్దుల్ అలీం, సుధాకర్ ఈసీ, స్రవంతి, ఫీల్డ్ అసిస్టెంట్స్, మేట్స్ తదితరులు పాలోగన్నారు.

శ్రీ శివ కోటేశ్వరాలయం పునఃనిర్మాణ పనులు ప్రారంభం



కేసముద్రం, నేటిధాత్రి: కాట్రపల్లి గ్రామంలోని పురాతన కాకతీయుల నాటి శ్రీ శివ కోటేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ గుగులోతు దసురు నాయక్ వారి ఆధ్వర్యంలో ఆలయ ఫౌండేషన్ పై సిమెంటు బెడ్ పోయడం జరిగిందని కమిటీ తెలిపింది. గత మూడు నెలల క్రితం కేసముద్రం మండల అభివృద్ధి ప్రదాతలు వేం నరేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మరియు మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భుఖ్య మురళి నాయక్, ఎమ్మెల్యే పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, సహకారంతో ఎన్నో సంవత్సరాల పురాతన కాకతీయుల నాటి కళా శిల్పాలు ఆలయాలు శిథిలమై పోతున్న తరుణంలో నాటి కాకతీయుల చరిత్ర గొప్పతనాన్ని నేటి భవిష్యత్ తరాలకు చూపించాలని ఆకాంక్షతో ఎన్నో సంవత్సరాలుగా కాట్రపల్లి గ్రామంలో కాకతీయుల పాలన నాటి శ్రీ శివ కోటేశ్వర ఆలయం శిథిలావస్థలో ఉండగా ఈ ఆలయాన్ని మరల పునర్నిర్మాణం చేసి ఆ దేవుని భక్తులకు నేటి భవిష్యత్తు తరాలకు వారి గొప్పతనాన్ని చూపించాలని ఆకాంక్షతో గ్రామ పెద్దలు గతంలో ఎంతోమంది కష్టపడి ఆర్థికంగా ఈ ఆలయానికి ఎన్నో విధాలుగా సహకరించారు ఈ ఆలయం నిత్యం ధూప దీప నైవేద్యాలతో వెలుగుతూ గ్రామ ప్రజలు భక్తులు ఆ దేవుని పూజించాలని నిత్య పూజలు జరగాలని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షతోఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని నిత్యం భక్తులతో ఆలయం అభివృద్ధి చెందాలని , గతంలో సహకరించిన శ్రీ శివ కోటేశ్వర ఆలయ భక్తులకు గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ. గత మూడు నెలల క్రితం కేసముద్రం మండల అభివృద్ధి ప్రదాతలు వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులు మరియు మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భుఖ్య మురళి నాయక్, ఎమ్మెల్యే పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ సహకారంతోటి శ్రీ శివ కోటేశ్వర ఆలయ పునర్నిర్మాణ అభివృద్ధి కొరకు 4, కోట్ల,60 లక్షల రూపాయల నిధులు కేటాయించి పునర్నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతున్నాయ శ్రీ శివ కోటేశ్వరఆలయ అభివృద్ధి పనులలో భాగంగా ఆలయ పునర్నిర్మాణం కొరకు బెడ్ పోయడం జరిగిందని దసురు నాయక్ తెలిపారు .కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చాగంటి యాదగిరి వార్డు సభ్యులు జల్లే మహేష్ పుట్ట ప్రభాకర్ బొంత వెంకన్న జాటోత్ నరేష్ గ్రామ పెద్దలు ఆలయ కమిటీ ముఖ్య సలహాదారులు కమిటీ సభ్యులు పెద్దలు సిరికొండ మల్లయ్య రుద్ర యాదగిరి జల్లేయాకాంబరం పుట్ట సుధాకర్ కుంచం మునేందర్ వడ్లకొండ వినోద్ జల్లే ప్రశాంత్ దై త యశ్వంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రభుత్వ పెద్దలందరికీ కాట్రపల్లి గ్రామ ప్రజలందరి తరపున ప్రత్యక్షమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజా శ్రేయస్సులో భాగంగా బియ్యం ధరల నియంత్రణ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, నేటిధాత్రి: ప్రజా శ్రేయస్సులో భాగంగా ప్రభుత్వం బియ్యం ధరల నియంత్రణ చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని బెల్లంపల్లి డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్,మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు,ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.ప్రభుత్వ నిర్దిత ధరకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ,పౌర సరఫరాల శాఖల అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు,ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. న్యూ రైస్ బ్యాగ్ ను 1 వేయి 326 రూపాయలు, పాత బియ్యంను 1 వేయి 612 రూపాయలు,హెచ్.ఎం.టి. స్టీమ్ బియ్యం బస్తా 1 వేయి 872 రూపాయలు,జై శ్రీరామ్ పాత బియ్యం 2 వేల 28 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా దీపావళి ముందస్తు వేడుకలు

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.. దీపాల అలంకరణలతో పండుగ శోభ



నస్పూర్, నేటిధాత్రి: పూర్ మండలం విద్యానగర్ లోని శ్రీ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో దీపావళి పండుగను పురస్కరించుకొని ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బత్తిని దేవన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు దీపాల అలంకరణలు, రంగురంగుల ముగ్గులు,దీపావళి శుభాకాంక్షల కార్డులను రూపొందించి తమ సృజనాత్మక ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల సందడితో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

ముదిరాజ్‌లకు రాజకీయ గుర్తింపు కల్పించాలి.

ఎమ్మెల్సీ పదవుల ఎంపికలో నీలం మధు ముదిరాజ్‌కు అవకాశం కల్పించాలి



కేసముద్రం, నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా కీలక పాత్ర పోషిస్తున్న ముదిరాజ్ సామాజిక వర్గానికి రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని సింగాని వెంకటేష్ ముదిరాజ్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గ ప్రజల ఆకాంక్షలను గుర్తించి, ఉన్నత రాజకీయ పదవుల్లో తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవుల ఎంపిక ప్రక్రియ నేపథ్యంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుల పేర్లను రాజకీయ పార్టీలు ప్రాధాన్యతతో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నీలం మధు ముదిరాజ్ పేరును ఎమ్మెల్సీ అభ్యర్థిత్వ పరిశీలనలోకి తీసుకోవాలని కోరారు. ఆయన రాజకీయ, సామాజిక సేవా నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకొని తగిన అవకాశం కల్పించాలని రాజకీయ నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజకీయ ప్రాతినిధ్యంతోనే సామాజిక న్యాయం ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం ఉండటం ఎంతో అవసరమని వెంకటేష్ పేర్కొన్నారు. ముదిరాజ్‌లు రాష్ట్ర అభివృద్ధిలో వివిధ రంగాల్లో తమ వంతు పాత్ర పోషిస్తున్నప్పటికీ, ఉన్నత రాజకీయ పదవులు, నిర్ణయాత్మక బాధ్యతల్లో మరింత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా ముదిరాజ్ యువతలో రాజకీయ చైతన్యం పెరుగుతున్న నేపథ్యంలో వారి ఆకాంక్షలకు రాజకీయ పార్టీలు గుర్తింపు ఇవ్వాలని సూచించారు. కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా, రాజకీయ నిర్ణయాల్లో భాగస్వాములుగా ముదిరాజ్‌లకు అవకాశాలు కల్పించాలని కోరారు.నాయకత్వం సానుకూలంగా స్పందించాలిసామాజిక సమతుల్యత, సమాన అవకాశాలు, ప్రజాస్వామ్య విలువలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ పదవుల ఎంపికలో ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని సింగాని వెంకటేష్ ముదిరాజ్ కోరారు. నీలం మధు ముదిరాజ్ పేరును సంబంధిత పార్టీ అధిష్ఠానం పరిశీలించి, అర్హతలు, ప్రజాసేవ ఆధారంగా తగిన రాజకీయ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాపాలనకు ప్రతిరూపం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నడిగోటి రాము

ప్రజా పాలనతో ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి - రాష్ట్ర అభివృద్ధికి ఆయన సేవలు అభినందనీయం



మొగుళ్లపల్లి, నేటిధాత్రి: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు నడిగోటి రాము శుభాకాంక్షలు తెలిపారు.నవంబర్ 8న సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డి నిజమైన ప్రజా నాయకుడని అన్నారు. ప్రజా భవన్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ప్రజా పాలన అంటే ఏమిటో చూపించారని కొనియాడారు.ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండి, మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, నేటిధాత్రి: జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని అధిక శబ్దం, వాయు కాలుష్యానికి కారణమయ్యే టపాసులకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు, పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు తావులేకుండా చూసుకోవాలని తెలిపారు.దీపావళి పర్వదినం జిల్లా ప్రజలందరి ఇళ్లలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ప్లాస్టిక్ నిషేధిద్దాం.. ప్రకృతిని కాపాడుకుందాం



వీణవంక, నేటిధాత్రి: వీణవంక మండల కేంద్రంలో శనివారం జమ్మికుంట న్యూ మిలీనియం హైస్కూల్ ఆధ్వర్యంలో మండల పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయం నుంచి వీణవంక బస్టాండ్ వరకు విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లారు.ర్యాలీలో విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని తెలియజేసేలా విద్యార్థులు ధరించిన విచిత్ర వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు విచ్చలవిడిగా పడేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని విద్యార్థులు వివరించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులను ఉపయోగించాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ అనేది పుస్తకాల్లో చదివే అంశంగా కాకుండా ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన బాధ్యతగా భావించాలన్నారు. విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను శాస్త్రీయంగా, సబ్జెక్టు పరంగా వివరిస్తున్నామని తెలిపారు.విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ ప్రజల్లో ఆలోచన రేకెత్తించేలా సాగింది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విద్యార్థులు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేష్, ఎస్సై ఆవుల తిరుపతి, ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి, ఉపాధ్యాయులు కిరణ్, శ్రీనివాస్, శారద, అఖిల,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది ఉన్న తాళం వేసి ఉంటుంది.



కొడిమ్యాల, నేటిధాత్రి: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, ఆయు ష్మాన్ ఆరోగ్య మందిర్ ఉన్న మూసేసి ఉంటుంది. ఆయుర్వేదిక్ మందులు వాడితే మంచిదని, పట్టణ ప్రజలు చాలామంది ఆయుర్వేదిక మందులపైన దృష్టి పెడుతున్నారు. మండలంలో చాలా గ్రామాల నుంచి వస్తుంటే ఇక్కడ మాత్రం ఆయుర్వేద వైద్యశాల మాత్రం మోసే ఉంటుంది. డాక్టర్ లేకున్నా అందులో పని చేసే సిబ్బంది కూడా రావడం లేదు. సంబంధిత అధికారులు దీనిపైన దృష్టి పెట్టి రోజు తెరిచి ఉంచాలని, సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆయుర్వేదిక మందులు ఉండేలా చూడాలని, డాక్టర్ ను, అధికారులను, ప్రజలు కోరుకుంటున్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, నేటిధాత్రి: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు దీపాలు వెలిగించి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.ఇందిరమ్మ ఇల్లు పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే కాకుండా, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపే సంక్షేమ పథకమని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఇందిరమ్మ ఇంట్లో ఆనందం, సంతోషం, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట సంబంధిత అధికారులు, మండల పార్టీ నాయకులు ,మాజీ ప్రజాప్రతినిధులు ,స్థానిక ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది

చీకటిపై వెలుగు విజయం.. ప్రతి గుండెలో ఆనంద జ్యోతి!

▶▶భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా దీపావళి.. చెడుపై మంచి విజయానికి చిహ్నం...



మంచిర్యాల, నేటిధాత్రి: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగల్లో దీపావళికి ప్రత్యేక స్థానం ఉంది.

దీపాల వెలుగులతో ప్రతి ఇంటిని ప్రకాశింపజేసే ఈ పండుగ చెడుపై మంచి,చీకటిపై వెలుగు,అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా భావిస్తారు.దేశవ్యాప్తంగా ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండుగను జరుపుకుంటారు.పురాణాల ప్రకారం శ్రీరాముడు రావణుడిని సంహరించి,సీతాదేవితో కలిసి అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంగా ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికారని చెబుతారు.అలాగే శ్రీకృష్ణుడు నరకాసురుడిని సంహరించిన విజయానికి గుర్తుగా కూడా దీపావళిని జరుపుకుంటారు.ప్రాంతీయ సంప్రదాయాలను బట్టి ఈ పండుగకు సంబంధించిన ఆచారాలు,కథనాలు భిన్నంగా ఉంటాయి.దీపావళి సందర్భంగా ఇళ్లను శుభ్రం చేసి,అందంగా అలంకరించి,ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి దీపాలను వెలిగిస్తారు.లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తారు.వ్యాపార సంస్థల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ పండుగ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,ఆత్మీయులు ఒకచోట చేరి ఆనందాన్ని పంచుకునే వేడుకగా నిలుస్తుంది.చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ కొత్త దుస్తులు ధరించి,మిఠాయిలు పంచుకుంటూ పండుగను జరుపుకుంటారు.దీపాల వెలుగులు మనిషి జీవితంలో ఆశ,ఆనందం,సానుకూల ఆలోచనలకు ప్రతీకగా నిలుస్తాయి.అయితే పండుగ ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా జరుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.బాణసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటిస్తూ,శబ్ద కాలుష్యం,వాయు కాలుష్యాన్ని తగ్గించేలా పర్యావరణహిత దీపావళిని జరుపుకోవాలి.ముఖ్యంగా చిన్నారులు పెద్దల పర్యవేక్షణలోనే బాణసంచా వినియోగించాలి.చివరగా దీపావళి మనకు అందించే సందేశం ఒక్కటే.. మనలోని అజ్ఞానం,ద్వేషం,అసూయ, అహంకారం వంటి చీకట్లను తొలగించుకొని ప్రేమ,ఆప్యాయత,సోదరభావం, మానవత్వం అనే వెలుగులను జీవితాల్లో నింపుకోవాలి.ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలి.. ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలి.అదే దీపావళి పండుగ అసలైన సందేశం.

టపాసుల పొగ వద్దు.. స్వచ్ఛమైన గాలి ముద్దు!



మంచిర్యాల, నేటిధాత్రి: దీపావళి అంటే దీపాల వెలుగులు,ఆనందాల సందడి, కుటుంబ సభ్యుల కలయిక. చీకటిపై వెలుగు,చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలి.అయితే పండుగ సంబరాల్లో భాగంగా విచ్చలవిడిగా టపాసులు కాల్చడం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉంది.క్షణిక ఆనందం కోసం కాలుష్యాన్ని పెంచి మన ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుకోవద్దనే అవగాహన ప్రతి ఒక్కరిలో అవసరం.

▶▶పెరుగుతున్న వాయు కాలుష్యం.... టపాసులు కాల్చినప్పుడు వెలువడే పొగలో సూక్ష్మ ధూళి కణాలు,వివిధ రసాయన పదార్థాలు గాలిలో కలుస్తాయి.వీటి ప్రభావంతో వాయు కాలుష్యం పెరిగి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, దగ్గు,గొంతు మంట,కళ్ల మంట వంటి సమస్యలు తలెత్తవచ్చు.ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు,శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు ఈ కాలుష్యానికి ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది.

▶▶శబ్ద కాలుష్యంతో అనారోగ్య సమస్యలు.... అధిక శబ్దంతో పేలే టపాసుల వల్ల శబ్ద కాలుష్యం పెరుగుతుంది.పెద్ద శబ్దాలు చిన్నారులు,వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారికి అసౌకర్యం కలిగిస్తాయి.అధిక శబ్దానికి గురికావడం వల్ల వినికిడి సమస్యలు,నిద్రకు ఆటంకం,మానసిక ఒత్తిడి వంటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.మూగజీవాలు సైతం పెద్ద శబ్దాలకు భయపడి ఆందోళనకు గురవుతాయి.ప్రమాదాలకు దూరంగా ఉండాలి టపాసులు కాల్చే సమయంలో అజాగ్రత్తగా వ్యవహరిస్తే కాలిన గాయాలు,కంటి గాయాలు, అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉంది.ముఖ్యంగా చిన్నారులు పెద్దల పర్యవేక్షణ లేకుండా టపాసులు కాల్చకూడదు.ఇళ్ల సమీపంలో, వాహనాల వద్ద,రద్దీ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడం ప్రమాదకరం.

▶▶మట్టి ప్రమిదలతో పర్యావరణహిత దీపావళి.... దీపావళి పండుగ అసలైన ఆనందం దీపాలు వెలిగించడంలోనే ఉంది.మట్టి ప్రమిదలు వెలిగిస్తూ,ఇంటి ముందు అందమైన ముగ్గులు వేసి,కుటుంబ సభ్యులతో మిఠాయిలు పంచుకుంటూ పండుగను జరుపుకోవాలి.సాధ్యమైనంత వరకు టపాసులకు దూరంగా ఉంటూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలి.

▶▶భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణం అందిద్దాం.... పండుగ అనేది ఆనందాన్ని పంచుకునే సందర్భం కానీ ఇతరులకు ఇబ్బందులు కలిగించే సందర్భం కాదు.మనం తీసుకునే చిన్నపాటి జాగ్రత్తలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయి.కాలుష్యాన్ని తగ్గించడం,ప్రకృతిని కాపాడటం, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత.ఈ దీపావళికి టపాసుల మోతకు బదులుగా దీపాల వెలుగులకు ప్రాధాన్యత ఇద్దాం.పర్యావరణాన్ని కాపాడుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములమవుదాం.టపాసుల శబ్దాలు కాదు.. దీపాల వెలుగులు మన పండుగకు ప్రత్యేకత కావాలి.పర్యావరణహిత దీపావళిని జరుపుకుందాం.. భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందిద్దాం!

దివ్యాంగుల సేవలకు గుర్తింపు.. రాష్ట్రస్థాయి పురస్కారాలకు ఆహ్వానం!

▶▶జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్



మంచిర్యాల, నేటిధాత్రి: దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారత కోసం విశేష కృషి చేసిన వ్యక్తులు,స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం అందించే రాష్ట్ర స్థాయి పురస్కారాల కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలు,పిల్లలు, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి వేడుకలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారత,సంక్షేమం కోసం విశేష సేవలందించిన ఉత్తమ వ్యక్తులు,స్వచ్ఛంద సంస్థలను రాష్ట్ర స్థాయి పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని వివరించారు.ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు,దివ్యాంగుల సంక్షేమం కోసం సేవలందిస్తున్న వ్యక్తులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తు విధానం, నమూనా,అర్హతలు, పురస్కారాలకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాలను https://depwdsctgp.telangana.gov.in అధికారిక వెబ్‌సైట్‌లో పొందవచ్చని తెలిపారు.అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్దేశిత నమూనాలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలను జతచేసి ఈ నెల 16వ తేదీలోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ కోరారు.

పటాన్‌చెరు అభివృద్ధికి నోచుకోవడం లేదు

▶▶ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి...

▶▶పటాన్ చెరులో అంజిరెడ్డి మార్నింగ్ వాక్...

▶▶4 గంటల పాటు అధికారులతో కలిసి పర్యటన....

▶▶దోషం చెరువు స్థలాన్ని కాపాడాలని హైడ్రా కమీషనర్ కు ఫోన్...

▶▶వారంలోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు....



పాటన్‌చేరు, నేటిధాత్రి: రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన పారిశ్రామిక, రెవెన్యూ కేంద్రమైన పటాన్‌చెరు నేడు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచి, 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్న చందంగా తయారైందని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరు పరిధిలో అధికారులతో కలిసి ఆయన మార్నింగ్ వాక్ నిర్వహించి, స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. దేశం నలుమూలల నుండి వచ్చి స్థిరపడిన లక్షలాది మంది ప్రజలతో మినీ ఇండియాగా పేరుగాంచిన ఈ



ప్రాంతంలో, మౌలిక వసతులు కరువవ్వడంతో సామాన్య ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.దశాబ్దాలుగా ఈ ప్రాంతాన్ని పాలిస్తున్న నాయకులు పటాన్‌చెరును కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాత్రమే వాడుకుంటూ, ప్రజల నిజమైన సమస్యలను గాలికి వదిలేస్తున్నారని అంజిరెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడానికే సరిపోతోందని, ఇక్కడ నయా పైస పని కూడా జరగడం లేదని విమర్శించారు. ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఈ ప్రాంతం మరింత గొప్పగా, ఆదర్శవంతంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రధాన రహదారులు, కాలనీల్లోని అంతర్గత రోడ్లపై ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగునీరు నిలవడం, నివాస ప్రాంతాలలో తాగునీరు సక్రమంగా రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీల్లోకి మురుగునీరు చేరి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నా అధికారుల్లో చలనం లేదని అన్నారు. ?పెరుగుతున్న జనాభాకు తగినట్లుగా వైద్య అవసరాలు తీర్చాల్సిన కొత్త దవాఖానను ప్రారంభించే తీరిక కూడా ఇక్కడి మంత్రికి లేదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో కనీస వసతులు, మరుగుదొడ్లు లేక పేద విద్యార్థుల చదువు ప్రమాదంలో పడింది. నేతాజీ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో సహాయకులు లేక పిల్లల సంరక్షణకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు తెలిపారు. కాలనీల్లో రోడ్డు లైట్లు సరిగా వెలగకపోవడంతో రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు ఒంటరిగా తిరగడానికి భయపడుతున్నారు. కొన్ని ఏరియాల్లో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాకు గురవుతున్నా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపించారు.బండ్లగూడ గోపాల్‌రెడ్డి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో పాటు తాగునీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందని స్థానికులు ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. అదే కాలనీకి చెందిన 75 ఏళ్ల వృద్ధుడు మొగులయ్యకు అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు వృద్ధాప్య పింఛన్ మంజూరు కాలేదని బాధితుడు వాపోయారు. దోషం చెరువులోకి మురుగునీరు చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, పందుల బెడద విపరీతంగా పెరిగిందని ప్రజలు తెలిపారు. 'ఇదే చెరువు అభివృద్ధికి 2022లో డ్రైనేజీ పైప్‌లైన్, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ. 1.15 కోట్లు మంజూరైనప్పటికీ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి.ఈ నేపథ్యంలో దోషం చెరువుకు సంబంధించి 16 ఎకరాల చుట్టూ అక్రమణలు కాకుండా చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో ఫోన్‌లో మాట్లాడి కోరాను. అలాగే శాంతినగర్‌లో మౌలిక వసతుల లేమితో ఇబ్బంది పడుతున్నారని, స్మశాన వాటిక స్థలాన్ని కబ్జాల బారిన పడకుండా సర్వే చేసి బౌండరీస్ గుర్తించాలని ఎమ్మార్వోను కోరుతున్నాను. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, అర్హులైన నిజమైన పేదలందరికీ ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా అందాలి.సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా ఫీల్డ్ విజిట్లు చేసి నిజమైన ప్రజాధికారులుగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలి. ప్రజల ఇబ్బందికర పరిస్థితులపై సత్వరమే స్పందించి, నేడు స్థానికుల నుంచి వచ్చిన సమస్యలన్నింటినీ రాబోయే వారంలోగా పూర్తిగా పరిష్కరించాలి. ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు, ఈ ప్రాంత బిడ్డగా పటాన్‌చెరు ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం తన వంతు పూర్తి కృషి చేస్తాను ' అని అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమృతకు బండి ఆపన్న హస్తం

▶▶తక్షణ సాయంగా రూ.50 వేలు పంపిన కేంద్ర మంత్రి

▶▶తక్షణమే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయండి

▶▶సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను కోరిన బండి సంజయ్

▶▶ఇల్లు మంజూరయ్యాక కుటుంబానికి అవసరమైన సరుకులన్నీ ఇవ్వండి



సిరిసిల్ల, నేటిధాత్రి: సొంత ఇల్లు లేక స్మశానమే నివాసంగా మార్చుకుని అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడితో కలిసి దుర్భర జీవితాన్ని గడుపుతున్న చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన మర్రిపల్లి అమృతకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బాసటగా నిలిచారు. అమృతకు తక్షణ సాయంగా రూ.50 వేలు పంపారు. ఈ నగదు మొత్తాన్ని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ద్వారా బాధితురాలకు అందజేశారు. దీంతోపాటు జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ తో కేంద్ర మంత్రి ఫోన్లో మాట్లాడుతూ అమృత దుస్థితిని వివరించారు. అమృతకు తక్షణమే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. మరోవైపు కొడుకును కోల్పోయి పుట్టెడు అమృతకు అన్ని విధాలా అండగా ఉండాలని బండి సంజయ్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరైన వెంటనే ఆ ఇంటికి అవసరమైన సామాగ్రితోపాటు కుటుంబానికి సరిపడా నిత్యావసర సరుకులను అందించాలని కోరారు.

వెంకటేశ్వర పల్లి లో తాళం వేసిన ఇంట్లో చోరీ ఇద్దరి అరెస్ట్

▶▶గణపురం సిఐ కరుణాకర్ రావు ఎస్సై బి అశోక్



గణపురం, నేటిధాత్రి: గణపురం మండలం వెంకటేశ్వర పల్లెలో తాళం వేసిన ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాలు అపహరించిన ఇద్దరు నిందితులను గణపురం పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ. 1.06 లక్షల విలువైన 22.5 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గణపురం సీఐ కరుణాకర్ రావు, ఎస్సై అశోక్ వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన అకుదారి లక్ష్మి (53) ఒంటరిగా నివసిస్తోంది. గత ఆగస్టు 11న ఆమె భూపాలపల్లిలోని తన కుమారుడి ఇంటికి వెళ్లి రాత్రి అక్కడే బస చేసింది. మరుసటి రోజు మధ్యాహ్నం తిరిగి గ్రామానికి వచ్చి చూడగా ఇంటి ప్రధాన ద్వారం తాళాలు తెరిచి ఉండటంతో పాటు, లోపలి గదిలోని అల్మారా తాళాలు పగలగొట్టి ఉన్నాయి. అందులో భద్రపరిచిన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించిన బాధితురాలు గణపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీమ్ ఆధారాలు, వేలిముద్రలు, స్థానిక సీసీటీవీ ఫుటేజీలను సేకరించి దర్యాప్తు ముమ్మరం చేశారు. శనివారం ఉదయం నిందితులు ఓసీ-3 పరుషరాంపల్లి ప్రాంతం నుంచి ములుగు వైపు వెళ్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించిన వెంకటేశ్వర్లపల్లికే చెందిన రత్నం ప్రవీణ్ (19), బిడ్డెల రాజేశ్ (23)లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా చోరీకి పాల్పడినట్లు నేరం అంగీకరించారు. నిందితుల నుంచి 20 గ్రాముల బంగారు మంగళసూత్రం, 2.5 గ్రాముల పుస్తెలు స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఈ చోరీలో ప్రమేయం ఉన్

అందరికీ దీపావళి శుభాకాంక్షలు

▶▶ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలి

▶▶ఎఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్



భూపాలపల్లి, నేటిధాత్రి: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

రైతులకి కేతి బచావో అభియాన్ కార్యక్రమం

▶▶ఆరుతడి పంటలు సాగు చేయాలని వ్యవసాయ అధికారి పి జ్యోతి రైతులకు అవగాహన కల్పించారు.



కొడిమ్యాల, నేటిధాత్రి: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం రామకిష్టాపూర్ గ్రామంలో రైతులకి " కేత్ బచావో అభియాన్ కార్యక్రమము(సాగు పోలాల సంరక్షణ కార్యక్రమం) " ప్రభుత్వ ఆదేశాలతో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రైతులు ఏలినినో ప్రభావము ఎక్కువగా ఉండటంవల్ల పంటలను సంరక్షించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది.యాసంగిలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నందున "ఆరుతడి పంటలు" అయిన మొక్కజొన్న, పెసర, మినుములు, శనగలు,నూనె గింజ పంటలు అయిన నువ్వులు వైపు మల్లాలని తెలపడం జరిగింది. నీటిని ఆదా చేసే పంటలను మాత్రమే సాగు చేయాలని తెలపడం అయినది. వరి పంట తర్వాత పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం,పర్యావరణం కాలుష్యం జరుగుతుంది కావున ప్రతి రైతు పంట అవశేషాలను పశుగ్రాసంగా లేదా నేలలో కలియ దున్ని నేల సారం పెంచాలని తెలపడం జరిగింది. హార్టికల్చర్ హెచ్ ఈ వో న్ . అనిల్ మాట్లాడుతూ కూరగాయల సాగు, ఆయిల్ పామ్ సాగు వివరాలు, సబ్సిడి వివరాలు తెలపడం జరిగింది. గ్రామ సర్పంచ్ నేరెళ్ళ మహేష్ మాట్లాడుతూ రైతులు వరి సాగు తగ్గించి ఆరు తడి పంటలు పండించి ఎల్ నినో ను ఎదుర్కోడం లో అందరూ సహకరించాలని కోరడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఏఈఓ తేజస్విని, పంచాయతీ కార్యదర్శి నవీన్ రైతులు పాల్గొనడం జరిగింది.

రైతులకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు

▶▶అధికారులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశం

▶▶ధర్మసాగర్--దేవాదుల డి-9 కెనాల్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే



ఐనవోలు, నేటిధాత్రి: రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశించారు.ఐనవోలు మండలం గరిమలపల్లి గ్రామంలో ధర్మసాగర్--దేవాదుల డి-9 కెనాల్ ద్వారా వస్తున్న నీటి సరఫరా పరిస్థితిని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రైతులు, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కెనాల్ ద్వారా గ్రామానికి చేరుతున్న నీటి ప్రవాహం, సరఫరా పరిస్థితి, రైతులకు సాగునీరు అందుతున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలోని రైతులకు సాగునీరు సకాలంలో అందేలా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న రైతులకు సాగునీరు అత్యంత కీలకమని, సరైన సమయంలో నీరు అందితేనే పంటలు సమృద్ధిగా పండించి రైతులు ఆర్థికంగా లబ్ధి పొందుతారని పేర్కొన్నారు.కెనాల్ ద్వారా వచ్చే నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని, చివరి ఆయకట్టు వరకు ప్రతి రైతుకు సాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నీటి పంపిణీలో ఎలాంటి అంతరాయం కలగకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని, రైతుల నుంచి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కక్కిరాలపల్లి సర్పంచ్ వాణి, ఉదతగూడెం సర్పంచ్ దేవిక రెడ్డి, రాంనగర్ సర్పంచ్ ఆకులపల్లి స్వాతి, లింగమరిగుడం సర్పంచ్ యాకయ్య, నందనం సర్పంచ్ జట్టబోయిన రాజు, గరిమలపల్లి సర్పంచ్ అశోక్, జేబీఎం చైర్మన్ జన్నపురెడ్డి రుగ్విద్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి, రమేష్, డీసీసీ సెక్రటరీ రాయారపు సాంబయ్య, ఎలీషా, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ



▶▶మూడు రోజుల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన మంచిర్యాల జిల్లా ఎంపీడీవోలు,ఎంపీవోలు

మంచిర్యాల, నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి,సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధన కోసం నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లాకు చెందిన అధికారులు విజయవంతంగా పూర్తి చేశారు.నవంబర్ 5 నుంచి 7వ తేదీ వరకు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో నిర్వహించిన శిక్షకుల శిక్షణ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నుంచి జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపురావు,భీమారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీణ, కాసిపేట మండల పరిషత్ కార్యనిర్వహణ అధికారి సఫ్దర్ అలీ,లక్సెట్టిపేట మండల పరిషత్ కార్యనిర్వహణ అధికారి అనిల్ కుమార్ పాల్గొన్నారు.ఈ శిక్షణలో భాగంగా గ్రామపంచాయతీల అభివృద్ధికి నిర్దేశించిన తొమ్మిది ప్రాధాన్య అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు.గ్రామాల్లో సమగ్ర, సుస్థిర అభివృద్ధి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను ఏ విధంగా రూపొందించాలి, అభివృద్ధి లక్ష్యాలను గ్రామస్థాయిలో ఎలా అమలు చేయాలి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు.గ్రామపంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల భాగస్వామ్యంతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని అధికారులు తెలిపారు.మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల మంచిర్యాల జిల్లా అధికారుల బృందం సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రజా ఉద్యమాలను కేసులతో ఆపలేరు : బీఆరఎస్ నాయకులు

డెస్క్, నేటిధాత్రి: ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ప్రశ్నిస్తూ నిరసన తెలిపిన నాయకులపై పోలీసులు కేసులు నమోదు చేయడం పట్ల బీఆరఎస్ నాయకులు మండిపడ్డారు. ప్రజా ఉద్యమాలను కేసులతో ఆపలేరని బీఆరఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీఆరఎస్వీ జిల్లా అధ్యక్షుడు కోరం శివరాజ్‌రెడ్డి, సీనియర్ నాయకుడు తరుణ్ పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు వంద రోజుల్లోనే 420 హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడుస్తున్నా నెరవేర్చలేదని ఆరోపించారు. గత సెప్టెంబర్ 7న బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఊట్కూర్ మండల కేంద్రంలోని చెక్‌పోస్టు ప్రధాన రహదారిపై బీఆరఎస్ నాయకులు బైఠాయించి నిరసన చేపట్టగా మక్తల్ సీఐ రామ్‌లాల్ 11 మంది బీఆరఎస్ నాయకులపై కేసులు నమోదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో శనివారం బీఆరఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు హాజరై స్టేషన్ బెయిల్ పొందారు. బీఆరఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు వంటి పథకాలతో వివిధ వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల పునరుద్ధరణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంపై ప్రజల్లో ఉన్న ఆదరణ, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి లభిస్తున్న ప్రజాస్పందనను చూసి ఓర్వలేకే మంత్రి ప్రోద్బలంతో పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. అక్రమ కేసులకు, బెదిరింపులకు భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆరఎస్ నాయకులు చింతనపల్లి అభిలాష్ రెడ్డి, ఉబేదుర్ రహిమాన్, షేక్ షమీ, రామలింగం గౌడ్, హనుమంతు, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.



ప్రభంజనం సృష్టించబోతున్న బండి సంజయ్



భీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888





మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఇతర పార్టీలపై ప్రభావం

బీజేపీ కీలక నేత బండి సంజయ్ కుమార్ మరోసారి పూర్తిస్థాయిలో రాష్ట్ర పగ్గాలు చేపట్టి లేదా "మహా పాదయాత్ర" ద్వారా జనం మధ్యకు వస్తే, తెలంగాణలోని ఇతర ప్రధాన రాజకీయ పార్టీలపై పడే వ్యూహాత్మక, రాజకీయ ప్రభావం ఎలా ఉండబోతుందనే అంశాన్ని పరిశీలిస్తే ప్రస్తుతంరాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి బండి సంజయ్ రూపంలో ఒక గట్టి సవాల్ ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వంపై ఉండే సహజమైన అసంతఅప్తిని, నిరుద్యోగ సమస్యలను లేదా హామీల అమలులో ఆలస్యాన్ని బండి సంజయ్ తన దూకుడు శైలితో ప్రజల్లోకి బలంగా తీ సుకెళ్లగలరు. ఇది కాంగ్రెస్ రక్షణత్మాక ధోరణిలోకి వెళ్లేలా చేస్తుంది.క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌కు ప్రధాన ప్రత్యర్థి తామేనని నిరూపించుకోవడానికి బండి సంజయ్ యాత్రలు దోహదపడతాయి. ఇదికాంగ్రెస్ వ్యతిరేక ఓటు బ్యాంకును తన వైపు తిప్పుకోవడానికి ఉపయోగపడుతుంది. కాంగ్రెస్ పార్టీ కూడా బండి సంజయ్ మాస్ అప్పీల్‌ను తట్టుకోవడానికి తమ వైపు నుంచి అంతే బలమైనమాస్ లీడర్లను క్షేత్రస్థాయికి పంపించాల్సి వస్తుంది.బండి సంజయ్ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి రావడం వల్ల అత్యంత ప్రభావితమయ్యేది బీఆర్ఎస్ పార్టీయేనని రాజకీయ విశ్లేషకులు అంచనా వే స్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటంలో తామే ముందున్నామని చూపించడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్న తరుణంలో, బండి సంజయ్ రంగంలోకి దిగితే ఆ మైలేజ్ బీజేపీ వైపు మారే ప్ర మాదం ఉంది. బీఆర్ఎస్ నిస్తేజంగా ఉన్న ప్రాంతాలలో, బండి సంజయ్ దూకుడును చూసి ఆ పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకులు లేదా కార్యకర్తలు బీజేపీ వైపు ఆకర్షితులయ్యే అవకాశం పెరుగుతుంది.గతంలో బండి సంజయ్ హయాంలో జరిగిన దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మళ్లీ ఆయన పగ్గాలు చేపడితే, తెలంగాణ రాజకీ యాలు స్పష్టమైన త్రిముఖ పోటీగా మారి బీఆర్ఎస్ తన సాంప్రదాయ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి మరింత కష్టపడాల్సి వస్తుంది.

పొలిటికల్ నరేటివ్‌లో మార్పు

తెలంగాణ రాజకీయాల్లో 'నరేటివ్' (రాజకీయ చర్చను శాసించడం) మార్చడంలో బండి సంజ య్ శైలి చాలా కీలకం. ఆయన యాత్రల వల్ల రాష్ట్రంలో చర్చ అంతా కేవలం కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగా మారే అవకాశం ఉంటుంది. భావావేశాలతో కూడిన హిందుత్వ సెంటిమెంట్ మరియు స్థానిక సమస్యల కలయిక వల్ల, ఇతర పార్టీలలోని తటస్థ ఓటర్లు సైతం బీజేపీ వైపు ఆలోచించేలా రాజకీయ వాతావరణం మారుతుంది.బండి సంజయ్ కుమార్ పూర్తిస్థాయి యాక్షన్ ప్లాన్‌తో రంగంలోకి దిగితే, అది కాంగ్రెస్ పార్టీకి కఠినమైన ప్రతిపక్ష సవాల్‌ను, మరియు బీఆర్ఎస్ పార్టీకి తమ ఉనికిని, కేడర్‌ను కాపాడుకోవాల్సిన అత్యంత క్లిష్టమైన పరిస్థితిని కల్పిస్తుందని రాజకీయ విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి.బండి సంజయ్ కుమార్ పూర్తిస్థాయి యాక్షన్ ప్లాన్‌తో రంగంలోకి దిగితే, అది కాంగ్రెస్ పార్టీకి కఠినమైన ప్రతిపక్ష సవాల్‌ను, మరియు బీఆర్ఎస్ పార్టీకి తమ ఉనికిని, కేడర్‌ను కాపాడుకోవాల్సిన అత్యంత క్లిష్టమైన పరిస్థితిని కల్పిస్తుందని రాజకీయ విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి.బండి సంజయ్ రాజకీయ శైలి పూర్తిగా దూకుడుతో కూడుకున్నది. ఆయన రంగంలోకి దిగితే రాష్ట్ర రాజకీయాల చర్చాంశం ఒక్కసారిగా మారిపోతుంది. ప్రభుత్వ విధానాలపై ఆయన చేసే తీవ్రమైన విమర్శలు, ఆందోళనలు రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తాయి. క్షేత్రస్థాయి బీజేపీ కేడర్‌లో ఆయనకు ఉన్న క్రేజ్ అసాధారణమైనది. ఆయనకు మళ్లీ బాధ్యతలు ఇస్తే నిస్తేజంగా ఉన్న కార్యకర్తల్లో ఉత్సాహం వచ్చి, మిగిలిన పార్టీల క్యాంప్‌లలో కలవరం మొదలవుతుంది.ఇది కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చేది బీఆర్ఎస్ కాదు, బీజేపీయేననే సంకేతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో ఆయన వ్యూహాలు గతంలో సక్సెస్ అయ్యాయి. మళ్లీ అదే పునరావఅతమైతే ఇతర పార్టీల ఓటు బ్యాంకుకు గండి పడటం ఖాయం.

బండి సంజయ్ గొప్ప మాస్ లీడర్

తెలంగాణ రాజకీయాల్లో బండి సంజయ్ కుమార్ ఒక బలమైన ముద్ర వేసిన మాస్ లీడర్. గతంలో ఆయన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో పార్టీ సాధించిన విజయాలు, కేడర్‌లో నింపిన జోష్‌ను విశ్లేషిస్తే, భవిష్యత్తులో ఆయనకు మరోసారి రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగిస్తే ఎలాంటి సానుకూల పరిణామాలు ఉ ంటాయనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ న డుస్తోంది. బండి సంజయ్ శైలి పూర్తిగా దూకుడుతో కూడుకున్నది. 2020లో ఆయన తొలిసారితెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టినప్పుడు పార్టీలో ఒక కొత్త రకమైన చైతన్యం వచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పక్షంపై రాజీలేని పోరాటం చేయడం ఆయన ప్రత్యేకత.క్షే త్రస్థాయిలో ఏ చిన్న సంఘటన జరిగినా స్వయంగా రంగంలోకి దిగి కార్యకర్తలకు భరోసా ఇవ్వడం ద్వారా కేడర్‌లో తిరుగులేని నమ్మకాన్ని సంపాదించుకున్నారు. ఆయనకు మళ్లీ రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇస్తే, నిస్తేజంగా ఉన్న కార్యకర్తల్లో సైతం కొత్త ఉత్సాహం వచ్చి, పార్టీ శ్రేణులు ఎన్నికల సమరానికి వేగంగా సిద్ధమవుతాయనే అంచనాలు ఉన్నాయి.గతంలో బండి సంజయ్ అధ్యక్షుడి గా ఉన్న కాలంలో బీజేపీ తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగింది. అంతకుముందు నామమాత్రంగా ఉన్న పార్టీని అధికార రేసులోకి తీసుకురావడంలో ఆయన వ్యూహాలు విజయవంతమయ్యాయి. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయాలు బండి సంజయ్‌నాయకత్వంలోనే సాధ్యమయ్యాయి.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అనూహ్యంగా 48 స్థానాలను గెలుచుకుని అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చింది.ని బండి సంజయ్ చేపట్టిన 'ప్రజా సంగ్రామ యాత్ర' పాదయాత్ర క్షేత్రస్థాయిలో ప్రజలకు, బీజేపీకి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించింది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ పార్టీ గ్రాఫ్‌ను అంచలంచెలుగా పైకి లేపారు.

సాధారణ ప్రజల్లో మంచి పట్టు

బండి సంజయ్‌కు సాధారణ ప్రజల్లో, ముఖ్యంగా యువతలో ఉన్న మాస్ అప్పీల్ పార్టీకి అతిపెద్ద బలం. క్షేత్రస్థాయి నుంచి మున్సిపల్ కార్పొరేటర్‌గా, ఆపై ఎంపీగా, ప్రస్తుతం కేంద్ర మంత్రి గా ఎదిగిన ఆయనకు గ్రౌండ్ రియాలిటీలపై పూర్తి పట్టు ఉంది.నిరుద్యోగం, రైతాంగ సమస్య లు, ప్రజా సంక్షేమ పథకాల అమలులోని లోపాలను ఎండగట్టడంలో ఆయన ముందుంటారు. ఒకవేళ ఆయనకు రాష్ట్ర నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే, గతంలో సాధించిన విజయాల అనుభవంతో, లోపాలను సరిదిద్దుకుంటూ పార్టీని అధికార పీఠం వైపు నడిపించేందుకు అవసరమైన వ్యూహాత్మక రోడ్ మ్యాప్ సిద్ధం చేయగలరు.ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ నేపథ్యం నుండి వచ్చిన బండి సంజయ్ కఠోర శ్రమకు, అంకితభావానికి నిదర్శనంగా నిలిచారు. గతంలో పార్టీని శూన్యం నుండి ఒక బలీయమైన శక్తిగా మార్చిన ఆయన ట్రాక్ రికార్డే, భవిష్యత్తులో ఆయనకు పగ్గాలు ఇస్తే తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి గట్టిగా కృషి చేస్తారనే నమ్మకానికి ప్రధాన కారణం.

మహాసంగ్రామ యాత్ర-2 చేపడితే...

బండి సంజయ్ కుమార్ నేతఅత్వంలో "మహా పాదయాత్ర" (ప్రజా సంగ్రామ యాత్ర) మళ్లీ ఊపందుకుంటే ప్రజల నుండి అపూర్వమైన మరియు అత్యంత చురుకైన స్పందన లభించే అవకాశం ఉంది. ఇటీవలే తెలంగాణవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో (హైదరాబాద్, నిర్మల్, కరీంనగర్ వంటి నగరాల్లో) బీజేపీ అధ్వర్యంలో జరుగుతున్న మహా పాదయాత్రలకు వస్తున్న భారీ జనసందో హమే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ.బండి సంజయ్‌కు క్షేత్రస్థాయిలో ఉన్న "మాస్ లీడర్" ఇమేజ్ ఈ యాత్రకు అతిపెద్ద ప్లస్ పాయింట్. ఆయన దూకుడుగా మాట్లాడే శైలి, రాజీలేని పోరాట పటిమ యువతను అమితంగా ఆకట్టుకుంటాయి. పాదయాత్ర మళ్లీ మొదలైతే, ప్రభుత్వ విధానాల పై అసంతృప్తిగా ఉన్న యువత, నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆయనతో నడవడానికి ఉత్సాహం చూపిస్తారు. గతంలో లాగే ప్రజా సమస్యలను (రైతాంగ ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలులోని లోపాలు, స్థానిక సమస్యలు) అజెండాగా మార్చుకుని ఆయన జనం మధ్యకు వెళ్తే, అది ప్రజాపోరాటంగా మారుతుంది.క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే బలమైన వేదిక దొరికిందని ప్రజలు భావిస్తారు.అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టడం ద్వారా బీజేపీని మరింత బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజలు చూసే అవకాశం పెరుగుతుంది.

కేడర్‌లో జోష్

గత ప్రజా సంగ్రామ యాత్ర తెలంగాణ బీజేపీ రూపురేఖలను మార్చేసిన సంగతి తెలిసిందే. మళ్లీ అదే తరహా యాత్ర మొదలైతే నిస్తేజంగా ఉన్న కార్యకర్తల్లో సైతం అద్భుతమైన ఉత్సాహం వస్తుంది.బండి సంజయ్ నేరుగా ప్రతి గ్రామాన్ని, వార్డును స్పర్శిస్తూ ముందుకు సాగడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ నెట్‌వర్క్ చాలా బలోపేతం అవుతుంది.నాయకత్వానికి, సాధారణ కార్యకర్తలకు మధ్య అనుసంధానం పెరిగి ఎన్నికల సమరానికి పార్టీ మిలిటెంట్ గ్రౌండ్ ఫోర్స్‌గా మారుతుంది. బండి సంజయ్ యాత్రలు కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, స్థానిక సెంటిమెంట్లు, సాంస్కృతిక ప్రతీకలతో ముడిపడి ఉంటాయి (గతంలో భాగ్యలక్ష్మి గుడి, యాదాద్రి వంటి పుణ్యక్షేత్రాల నుండి యాత్రలు ప్రారంభించడం దీనికి నిదర్శనం). ఇది ప్రజల్లో ఒక రకమైన భావోద్వేగ కనెక్టివిటీని తెస్తుంది, తద్వారా సాధారణ ప్రజానీకం రాజకీయాల కతీతంగా యాత్రకు సంఘీభావం తెలిపే అవకాశం ఉంటుంది.మొత్తంగా చెప్పాలంటే బండి సంజయ్ మళ్లీ పూర్తిస్థాయిలో పాదయాత్రతో రోడ్లపైకి వస్తే ప్రజా స్పందన ఖచ్చితంగా భారీ స్థాయిలో ఉంటుంది. అది తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరతీసి, అధికార పీఠం దిశగా బీజేపీ క్యాంపె యిన్‌కు తిరుగులేని మైలేజీని అందిస్తుంది.

గత ప్రజాసంగ్రామ యాత్రలకు మంచి స్పందన

బండి సంజయ్ కుమార్ చేపట్టిన 'ప్రజా సంగ్రామ యాత్ర' తెలంగాణ రాజకీయాల్లో ఒక మైలురాయిగా నిలిచింది. ఐదు విడతలుగా సాగిన ఈ సుదీర్ఘ పాదయాత్రకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించినప్పటికీ, కొన్ని నిర్దిష్ట జిల్లాలలో మరియు ప్రాంతాలలో ప్రజలు, రాజకీయ శ్రే ణుల నుండి లభించిన మైలేజ్, ప్రజాదరణ అత్యంత భారీ స్థాయిలో ఉన్నాయి.బండి సంజయ్ స్వంత జిల్లా కరీంనగర్ ఆయన రాజకీయ క్షేత్రం కావడంతో ఇక్కడ ప్రజా సంగ్రామ యాత్రకు జనం బ్రహ్మరథం పట్టారు.మొదటి విడత పాదయాత్ర ముగింపు సభ హుస్నాబాద్‌లో భారీ ఎత్తున జరిగింది. హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో యాత్రకు లభించిన స్పందన పార్టీ విజయానికి బలమైన పునాది వేసింది. ఐదో విడత పాదయాత్ర ముగింపు సభ కరీంనగర్‌లో జరిగింది. ఈ సభకు జనసందోహం పోటెత్తింది, కరీంనగర్ లోక్‌సభ పరిధిలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లో (చొప్పదండి, వేములవాడ, జగిత్యాల) కేడర్ నుంచి తిరుగులేని మద్దతు లభించింది.మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర ఉమ్మడి వరంగల్ పరిధిలోకి ప్రవేశించినప్పుడు రాజకీయ వాతావరణం పూర్తిగా వేడెక్కింది. జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి వంటి ప్రాంతాలలో యాత్ర సాగుతున్నప్పుడు అధికార పార్టీ (అప్పటి బీఆర్ఎస్) శ్రేణుల తో పెద్ద ఎత్తున ఘర్షణలు, ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. బండి సంజయ్ అరెస్ట్ కూడా ఇక్కడే జరిగింది. ఈ ఉద్రిక్తతలు యాత్రకు మరింత హైప్ తెచ్చిపెట్టాయి, ప్రజలు పెద్ద ఎత్తున ఆయనకు మద్దతుగా రోడ్లపైకి వచ్చారు.వరంగల్ భద్రకాళి ఆలయం వద్ద మూడో విడత ముగింపు సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభకు లక్షలాది మంది తరలివచ్చారు, ఇది ఉత్తర తెలంగాణలో బీజేపీకి మైలేజ్ పెంచింది. ఉమ్మడి నల్గండ, యాదాద్రి భువనగిరి జిల్లాలను సాధారణంగా కాంగ్రెస్ లేదా లెఫ్ట్ పార్టీల కోటలుగా భావిస్తారు. అయితే, మూడో విడత యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం నుండి ప్రారంభమైనప్పుడు లభించిన రెస్పాన్స్ రాజకీయ విశ్లేష కులను ఆశ్చర్యపరిచింది. ఫ్లోరైడ్ సమస్యలు, స్థానిక రైతాంగ ఇబ్బందులపై బండి సంజయ్ చేసిన ప్రసంగాలకు ఇక్కడి గ్రామీణ జనం, చేనేత కార్మికులు (పోచంపల్లి ప్రాంతం) బాగా కనెక్ట్ అయ్యారు.రెండో విడత పాదయాత్ర మహబూబ్?నగర్? జిల్లా? అలంపూర్ జోగులాంబ శక్తిపీఠంనుండి ప్రారంభమైంది.దక్షిణ తెలంగాణలో బీజేపీకి అంతగా పట్టు లేదనే అంచనాలను తిప్పికొ డుతూ, గద్వాల, నారాయణపేట, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన 'రచ్చబండ' కార్యక్రమాలకు సామాన్య ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను విన్నవించు కున్నారు. ఐదోవిడత పాదయాత్ర ఉమ్మడి ఆదిలాబాద్? జిల్లా నిర్మల్ జిల్లాలోని బైంసా నుండి ప్రారంభమైంది.భద్రతా కారణాలు, కోర్టు అనుమతుల నడుమ సాగిన ఈ యాత్రకు నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో విపరీతమైన స్పందన లభించింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు, హిందూత్వ సెంటిమెంట్ బలంగా ఉన్న ఈ బెల్ట్‌లో బండి సంజయ్ దూకుడు శైలికి ప్రజలు జైకొట్టారు.హైదరాబాద్ పాతబస్తీ భాగ్యలక్ష్మి ఆలయం నుండి ప్రారంభమైన ఈ యాత్ర రం గారెడ్డి, మెదక్, నిజామాబాద్ మీదుగా సాగినప్పటికీ... కరీంనగర్, వరంగల్ (జనగామ), ఆది లాబాద్ (నిర్మల్) జిల్లాలలో రాజకీయంగా అత్యంత తీవ్రమైన ప్రజా స్పందనను, భావోద్వేగ కనెక్టివిటీని చూసింది.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వసుధ, నర్సంపేట సీఐ శ్రీనివాస్ పిలుపు

నర్సంపేట, నేటిధాత్రి:

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని జిల్లా బాలల సంక్షేమ సమితి (సీడబ్ల్యూసీ) చైర్‌పర్సన్ వసుధ నూచించారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువభారత్ (మై భారత్) ద్వారా నర్సంపేటలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో 'నషా ముక్తి యువ' కార్యక్రమాన్ని నిర్వహించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వసుధ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం యువత శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. వ్యసనాలు వ్యక్తిగత జీవితంతోపాటు కుటుంబ, సామాజిక వ్యవస్థలను కూడా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు.

నర్సంపేట సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కౌమార దశ అత్యంత కీలకమైనదని, చెడు స్నేహాలు, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాలకు బానిసలై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు హితవు పలికారు.



డాన్‌బాస్కో నవజీవన్ ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్ కరుణాకర్ మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, హెల్పింగ్ హాండ్స్ డీ-అడిక్షన్ సెంటర్ సైకాలజిస్ట్ డాక్టర్ మనోజ్‌కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు తదితరులు పాల్గొన్నారు. సుమారు 350 మంది విద్యార్థినులు మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

కొడంగల్‌లో మెగా రైతుమేళా.. పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభం

హకీంపేట, నేటిధాత్రి:

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో నిర్వహిస్తున్న మెగా రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. కొడంగల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా హకీంపేటలోని యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ హబ్ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి రైతుమేళా, పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను సందర్శించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యామ్నాయ పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించడమే ఈ రైతుమేళా ప్రధాన ఉద్దేశం. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, యాంత్రీకరణ, ఆధునిక పరికరాలు, పంటల వైవిధ్యీకరణ, అనుబంధ రంగాల్లో అందుబాటులో ఉన్న అవకాశాలను రైతులకు వివరించేలా ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.

ఈ మేళాలో వ్యవసాయ, ఉద్యానవన శాఖలు, ఆయిల్‌ఫెడ్, ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పశుసంవర్ధక శాఖ, బ్యాంకింగ్ సంస్థలు, విత్తన పరిశ్రమలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు సహా 26 ప్రభుత్వ శాఖలు, అనుబంధ సంస్థల భాగస్వామ్యంతో సుమారు 150 ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేశారు. వ్యవసాయానికి సంబంధించిన నూతన పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, పంటల సాగు విధానాలను ఈ స్టాళ్లలో ప్రదర్శిస్తున్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖిలో పాల్గొని సాగు రంగంలో ఎదురవుతున్న సమస్యలు, ఆధునిక పద్ధతులు, రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానంపై చర్చించారు. అనంతరం పారిశ్రామికవేత్తలతో సమావేశమై కొడంగల్ ప్రాంతంలో పరిశ్రమల స్థాపన, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై చర్చించే కార్యక్రమం చేపట్టారు.

మూడు రోజుల పాటు కొడంగల్‌లో పర్యటన

ముఖ్యమంత్రి నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం రూ.9,053.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, శిలాఫలకాల ఆవిష్కరణలు చేయనున్నారు. రూ.46.08 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న వది ప్రభుత్వ భవనాలను ప్రారంభించనున్నారు.

ప్రధానంగా రూ.5,060 కోట్లతో కొత్తవాల్‌గూడ నుంచి నాచారం వరకు రేడియల్ రోడ్డు--2, రూ.2,100 కోట్లతో మహబూబ్‌నగర్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం రెండో దశ, రూ.1,410 కోట్లతో 223 బీటీ రహదారుల పనులు చేపట్టనున్నారు. కొడంగల్‌లో రూ.123 కోట్లతో వ్యవసాయ కళాశాల, రూ.118.80 కోట్లతో పది తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించిన పనులు కూడా ఈ ప్రణాళికలో ఉన్నాయి. నవంబర్ 8న లగచర్ల పారిశ్రామిక కారిడార్‌లో రూ.81 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. నవంబర్ 9న హకీంపేటలో నిర్వహించే రైతు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సభకు పది జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.



Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999